అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్గిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 330 | 09-01-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## భారత్‌పై పేలనున్న మరో బాంబ్

- ఏకంగా 500 శాతం సుంకాల విధింపునకు రెడీ
- బిల్లును సిద్ధం చేసిన అమెరికా

2



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు.

## ఆరు రాష్ట్రాల్లో ఏకకాలంలో ఇడి దాడులు

ఇడి దాడులపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులు రాజకీయ ప్రేరేపితమని, రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఐ-ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంలో జరిగిన సోదాల్లో ఇడి అధికారులు టిఎంసి హార్డ్ డిస్క్‌లు, అంతర్గత పత్రాలు, రహస్య డేటాను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు.



2

## మోకిల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



2

రంగారెడ్డి జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి బోల్తాపడటంతో నలుగురు విద్యార్థులు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. హైదరాబాద్ ఇక్ఫాయి యూనివర్సిటీ విద్యార్థులు శ్రీ నిఖిల్, సూర్యతేజ, సుమిత్, రోహిత్, నక్షత్ర కలిసి కోకాపేటలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు.

# ఉపాధి పథకం రద్దు
# దుర్మార్గ చర్య

- పేదల పొట్టకొట్టే యత్నం చేసిన మోడీ
- అధికారం ఉందని మోడీ ఇష్టారీతి నిర్ణయాలు
- ఉపాధితో పేదరిక నిర్మూలనకు అడుగులు
- పంచాయితీ ఎన్నికల మాదిరే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం
- కార్యకర్తలకు సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

2లో

పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మారుస్తారా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.







## మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం

- మరోమారు ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు
- ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు ప్లాన్
- ఫిబ్రవరి 3 నుంచి 9 వరకు సభల నిర్వహణ
- సభల నిర్వహణ బాధ్యత మంత్రి పొంగులేటికి అప్పగింత

2 లో..

## నిలకడగా సోనియా గాంధీ ఆరోగ్యం

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ ఛైర్‌పర్సన్, సీనియర్ నేత సోనియాగాంధీ ఆరోగ్యం నిలకడగా ఉందని సర్ గంగారామ్ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ అజరు స్వరూప్ గురువారం వెల్లడించారు. సోనియాగాంధీ ఢిల్లీలో గాలికాలుష్యం వల్ల శ్వాసకోశ సమస్యలతో బాధపడుతూ చికిత్స కోసం సోమవారం రాత్రి సర్ గంగారామ్ ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆమె చికిత్సకు స్పందిస్తున్నారని, కోలుకుంటున్నారని అజరు స్వరూప్ ఆమె ఆరోగ్యానికి సంబంధించిన సమాచారాన్ని వెల్లడించారు.



## కువైట్‌లో మాదక ద్రవ్యాల సరఫరా

### ఇద్దరు భారతీయులకు మరణశిక్ష

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

:మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసులో కువైట్‌లోని ఓ న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. మాదకద్రవ్యాలతో పట్టుబడిన ఇద్దరు భారతీయులను దోషులుగా తేల్చి, మరణశిక్ష విధించింది. అయితే, వారిద్దరు భారత్‌లో ఏ ప్రాంతానికి చెందిన వారనే విషయంపై స్పష్టత లేదు. దేశంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించిన కువైట్ అంతర్గత వ్యవహారాల శాఖ ఇటీవల ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. ఇందులో భాగంగా కైఫాన్, షువైఖ్ ప్రాంతాల్లో నిఘా పెట్టిన డ్రగ్ కంట్రోల్ అధికారులు.. ఇద్దరు భారతీయులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 14 కిలోల హెరాయిన్, 8 కిలోల మెథాంఫెటమైన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు అంతర్జాతీయ డ్రగ్స్ నెట్‌వర్క్‌తో సంబ ంధం ఉన్నట్లు దర్యాప్తులో తేలినట్లు సమాచారం.

## కృష్ణా జలాలపై పదేపదే రాజకీయాలు

- పాలమూరు-రంగారెడ్డికి విభజన చట్టంలో ప్రతిపాదన ఏదీ
- పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తోడితే కెసిఆర్ ఏం చేశారు
- కెసిఆర్ 229 టిఎంసిలు చాలని సంతకం పెట్టలేదా?
- బేసిన్లు లేవు..భేషజాలు లేవన్నదే కెసిఆర్
- జగన్‌తో కలసి ఏం మాట్లాడారో బయటపెట్టాలి
- ఆనాడు మేం నిలదీస్తే విమర్శలు చేశారు
- మీడియా సమావేశంలో బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు

2 లో..

కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టీఎంసీలు రావాల్సి ఉంటే.. 299 టీఎంసీలకే ఆయన ఎందుకు అంగీకారం తెలిపారని ప్రశ్నించారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించినప్పుడు ఎవరూ స్పందించ లేదన్నారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని మండిపడ్డారు..



## మహిళా మంత్రులకు కెసిఆర్ ఆత్మీయ స్వాగతం

- చీరసారెతో దంపతుల సత్కారం
- యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కెసిఆర్
- మేడారం ఆహ్వాన పత్రికి అందచేసిన మంత్రులు

గజ్వేల్, **అక్షరకలం ప్రతినిధి**

ఎర్రవెల్లిలోని తన నివాసానికి వచ్చిన మహిళా మంత్రులను భారత రాష్ట్రసమితి అధినేత కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ గురువారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. మేడారం జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. మేడారం ప్రసాదం అందజేసి.. మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న జాతరను సందర్శించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా.. తన ఇంటికి వచ్చిన



ఆడబిడ్డలను ఆత్మీయంగా పలకరించి.. సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్ దంపతులు సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. కేసీఆర్ దంపతులు ఇచ్చిన తేనీటి విందు స్వీకరించిన మంత్రులు.. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత, ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మహిళా మంత్రులకు



మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆహ్వానం పలికారు. తన ఇంటికి వచ్చిన రాష్ట్ర మహిళా మంత్రులను 'బాగున్నరా అమ్మ' అంటూ ఆత్మీయంగా పలకరించారు. వారికి సాదర స్వాగతం పలికారు. కేసీఆర్, ఆయన సతీమణి శోభమ్మ వారికి అతిథి మర్యాదలు చేశారు. సంప్రదాయం ప్రకారం పసుపు కుంకుమలు, చీర, తాంబూలాలతో ఆ ఆడబిడ్డలను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా మేడారం ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ దంపతులు అందించిన తేనీటి విందును మహిళా మంత్రులు స్వీకరించారు. కాసేపు పరస్పర యోగక్షేమాల గురించి వారు మాట్లాడుకున్నారు. ఇష్టాగోష్టి అనంతరం మహిళా మంత్రులు తిరుగు ప్రయాణం అయ్యారు. అంతకుముందు మహిళా మంత్రులు ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసం దగ్గర వాహనాలు దిగగానే మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ వారికి పుష్పగుచ్ఛాలు అందించి సాదరంగా ఆహ్వానించారు.

# భారత్‌పై పేలనున్న మరో బాంబ్

## ఏకంగా 500 శాతం సుంకాల విధింపునకు రెడీ

## బిల్లును సిద్ధం చేసిన అమెరికా

**వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై ఏకంగా 500 శాతం సుంకాలు విధించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయంపై రిపబ్లికన్ సెనేటర్ లిన్స్ గ్రాహం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ట్రంప్‌తో జరిగిన భేటీలో పలు కీలక విషయాల గురించి చర్చలు జరిపినట్టు తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనుందని వెల్లడించారు. ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తున్న దారుణాలకు రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా బిల్లు ప్రకారం ఆయా దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారం అమెరికాకు ఉంటుందని గ్రాహం తెలిపారు బిల్లు ఆమోదం పొందితే రష్యా నుంచి ఇతర దేశాలు చమురు కొనడం తగ్గుతుందని లిన్స్ గ్రాహం ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొంటున్న దేశాల్లో ప్రస్తుతం చైనా మొదటి స్థానంలోనూ, భారత్ రెండో స్థానంలోనూ ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపించడానికి ట్రంప్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే భారత ఉత్పత్తులపై 50 శాతం సంకాలు విధించారు. అయినా భారత్ మాత్రం రష్యా నుంచి చవకగా వస్తున్న చమురును కొనుగోలు చేస్తూనే ఉంది. అందుకే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యాపై బెదిరింపులకు దిగారు. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై టారిఫ్‌లను విధించేందుకు సిద్ధమయ్యారు. ద్వైపాక్షిక రష్యా ఆంక్షల బిల్లుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు రిపబ్లికన్ సెనెటర్ లిండ్సే గ్రాహం పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోలు చేసినందుకు వాణిజ్య భాగస్వాములైన భారత్, చైనా, బ్రెజిల్‌లపై జరిమానా విధించేందుకు ఈ బిల్లును వినియోగించనున్నారు. గ్రాహం–బ్లూమెంటల్ బిల్లు ఆమోదం పొందితే, రష్యా చమురు లేదా యురేనియంను కొనుగోలు చేస్తున్న దేశాలపై 500శాతం వరకు సుంకాలు విధించడానికి అధ్యక్షుడికి అనుమతి లభిస్తుంది. బుధవారం వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశమయ్యానని గ్రాహం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ నెలల తరబడి చర్చిస్తున్న బిల్లుకు తన మద్దతు తెలిపారని అన్నారు. వైట్‌హౌస్ సీనియర్ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ధృవీకరించారు. వచ్చే వారం ప్రారంభంలో ఓటింగ్ జరగవచ్చని గ్రాహం అన్నారు. ఈ బిల్లుని హౌస్ ఆమోదిస్తే, ప్రస్తుతం పరిశీలిస్తున్న స్కేల్–బ్యాక్డ్ ప్రభుత్వ నిధుల ప్యాకేజీని వచ్చే వారం సెనెట్ చేపట్టనుంది.అంటే రష్యాపై ఆర్థికంగా ఒత్తిడి విధించేందుకు రూపొంది ంచింది. గతంలో ఈ బిల్లులో కొన్ని సవరణలు చేపట్టాలని వైట్‌హౌస్ సూచించింది.

# నకిలీ ప్రభుత్వ ఉద్యోగాలతో మోసం

## ఆరు రాష్ట్రాల్లో ఏకకాలంలో ఇడి దాడులు

## ఇడి దాడులపై మండిపడ్డ బెంగాల్ సిఎం మమత

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ఒక వ్యవస్థీకృత ముఠా నిర్వహిస్తున్న నకిలీ ప్రభుత్వ ఉద్యోగాల కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం ఆరు రాష్ట్రాల్లో సోదాలు జరిపింది. బీహార్‌లోని ముజఫర్‌పూర్, మొతిహరి, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతా, కేరళలోని ఎర్నాకులం, పండలం, అడూర్ మరియు కోడూర్, తమిళనాడులోని చెన్నై, గుజరాత్‌లోని రాజ్‌కోట్, ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, ప్రయాగ్‌రాజ్ మరియు లక్నోలోని 15 ప్రదేశాల్లో సోదాలు కొనసాగుతున్నట్లు ఇడి అధికారులు తెలిపారు. భారతీయ రైల్వేలో మొదట ఈ కుంభకోణాన్ని గుర్తించినప్పటికీ, అటవీ, పోస్ట్, ఐటి, హైకోర్టు, ప్రజా ప్రనుల శాఖ, బీహార్ ప్రభుత్వం, ఢిల్లీ అభివృద్ధి అథారిటీ, రాజస్థాన్ సెక్రటేరియట్, ఇతర ప్రభుత్వ సంస్థలు సహా 40కి పైగా విభాగాల్లో ఈ స్కామ్ జరిగినట్లు దర్యాప్తులో తేలిందని అన్నారు. ఈ ముఠా ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లను అనుకరిస్తూ నకిలీ ఇమెయిల్ ఖాతాలను వినియోగించి మోసపూరిత జాయినింగ్ లెటర్స్ పంపిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులుగా నమ్మించేందుకు రైల్వేలు, ఇతర సంస్థల్లో నియమించిన కొంతమంది బాధితులకు ఈముఠా రెండు నుండి మూడు నెలల వరకు జీతాల చెల్లింపులు కూడా చేశాయని అన్నారు. ÷రిళిల్‌కతాలో కొనసాగుతున్న ఇడి దాడులపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులు రాజకీయ ప్రేరేపితమని, రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఐ–ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంలో జరిగిన సోదాల్లో ఇడి అధికారులు టిఎంసి హార్డ్ డిస్క్‌లు, అంతర్గత పత్రాలు, రహస్య డేటాను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. జైన్ నేతృత్వంలోని కన్‌స్టలెన్సీ సంస్థ ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ కార్యాలయంలో కూడా సోదాలు కొనసాగు తున్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కి చెందిన ఐటి సెల్‌ను కూడా ఐ–ప్యాక్ నిర్వహిస్తోంది. అధికార పార్టీ అంతర్గత వ్యూహం, అభ్యర్థుల జాబితాలు, గోప్యమైన డిజిటల్ మెటీరి యల్‌ను ఇడి యాక్సెస్ చేసేందుకు యత్నిస్తోందని, ఆ సమాచారానికి, ఆర్థిక దర్యాప్తుతో సంబంధం లేదని అన్నారు. తమ పార్టీ వ్యూహం, ప్రణాళికలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను తీసుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. రాజకీయ పార్టీల అంతర్గత పత్రాలను సేకరించడం ఇడి పనా అని కేంద్రాన్ని నిలదీశారు. ఈ పక్రియు బెదిరింపుగా అభివర్ణించా రు. ఇది చట్ట అమలు సంస్థ కాదని, రాజకీయ ప్రతీకారమని అన్నారు. హోంమంత్రి దేశాన్ని రక్షించే వ్యక్తిలా కాకుండా అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

# మోకిల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## చెట్టును ఢీకొన్న విద్యార్థుల కారు

## నలుగురు ఇక్‌ఫయ్ విద్యార్థుల దుర్మరణం

**రంగారెడ్డి, అక్షరకలం ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి బోల్తాపడటంతో నలుగురు విద్యార్థులు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. హైదరాబాద్ ఇక్ఫాయి యూనివర్సిటీ విద్యార్థులు శ్రీ నిఖిల్, సూర్యతేజ, సుమిత్, రోహిత్, నక్షత్ర కలిసి కోకాపేటలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఓ స్నేహితుడిని డ్రాప్ చేసి తిరిగి మోకిల నుండి హైదరాబాద్ నగరానికి వస్తుండగా గురువారం తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా మోకిల పరిధిలోని మిర్జాగూడ వద్ద కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది.. కారు వేగం ఎక్కువగా ఉండటంతో అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది. దీంతో వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. నక్షత్ర అనే యువతికి తీవ్రగాయాలయ్యాయి. అప్రమత్తమైన స్థానికులు వెంటనే యువతిని అత్యవసర చికిత్స ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘోర ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

# తిరుమలలో పెరిగిన రద్దీ

**తిరుమల అక్షరకలం ప్రతినిధి**

వైకుంఠ ద్వార దర్శనానికి గురువారం ఆఖరి రోజు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తిరుమలకు తరలివచ్చారు. దీంతో ఆలయ మాఢవీధులు భక్తుల గోవిందనామ స్మరణతో మారుమ్రోగిపోతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లన్ని నిండిపోగా శిలాతోరణం వరకు క్యూ లైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న 85,752 మంది తలనీలాలు సమర్పించుకోగా 19,443 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ.4.69 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

# ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

## పేదల పొట్టకొట్టే యత్నం చేసిన మోడీ

## అధికారం ఉందని మోడీ ఇష్టారీతి నిర్ణయాలు

## ఉపాధితో పేదరిక నిర్మూలనకు అడుగులు

## పంచాయితీ ఎన్నికల మాదిరే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం

## కార్యకర్తలకు సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**




పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మారుస్తారా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం అని అన్నారు. మెజారిటీ ఉందని చట్టసభలను వినియోగించి పేదలను అణచివేస్తామంటే కుదరదు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయమిదని అన్నారు. ఈ పథకంతో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది.2024 ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని భాజపా నేతలు ప్రచారం చేశారు. అన్ని సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్నే మార్చేసేవారు. తద్వారా పేదల హక్కులను కాలరాయాలని చూశారు. కార్పొరేట్లకు దేశాన్ని అప్పగించే ప్రయత్నం చేశారు. ప్రజలను కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో భాజపా 240 సీట్ల వద్ద ఆగిపోయింది. దీంతో రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడింది. ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు.ఉపాధి హామీ పథకం వల్ల వెట్టిచాకిరి ఆగిపోయిందని, గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. అలాగే పనికితగ్గ వేతనం డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేశంలో 80 శాతం మంది ఈ ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. పథకం పేరు మార్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్ వెనుక పెద్ద కుట్ర ఉందని.. వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్) చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. ఉపాధి హామీని రద్దు చేస్తే మళ్లీ వలసలు ప్రారంభ మవుతాయని హెచ్చరించారు. కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకు, అదానీ–అంబానీలకు ప్రజలను కూలీలుగా మార్చేందుకు ఉపాధి హామీని రద్దు చేస్తున్నారని విమర్శించారు. వికసిత్ భారత్ కాదు.. సంక్షోభ భారత్‌ను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నల్ల చట్టాల విషయంలో క్షమాపణ చెప్పే వరకు వదల్లేదని.. ఇప్పుడు ఉపాధి హామీ విషయంలోనూ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తల పాత్రను ముఖ్యమంత్రి రేవంత్ కొనియాడారు. కార్యకర్తల కష్టం, త్యాగాలతోనే అధికారంలో ఉన్నామని.. వచ్చిన పదవులన్నీ కార్యకర్తలు ఇచ్చినవేనని చెప్పారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో 66 శాతంపైగా కాంగ్రెస్ గెలిచిందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ గెలవాలని ధీమా వ్యక్తం చేశారు. కష్టపడినవాడు ఎప్పుడూ నష్టపోడని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులంతా కష్టపడి పైకొచ్చినవారేనని, పార్టీ అవకాశం ఇస్తే తనతోపాటు ఎవరికైనా గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం

## మరోమారు ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు

## ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు ప్లాన్

## ఫిబ్రవరి 3 నుంచి 9 వరకు సభల నిర్వహణ

## సభల నిర్వహణ బాధ్యత మంత్రి పొంగులేటికి అప్పగింత

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**



రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఖరారు చేసింది. ఈ బహిరంగ సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించింది. కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మున్సిపల్ ఎన్నికలపైనా చర్చించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పరిధిలో గెలపు బాధ్యతలు తీసుకునేలా దిశానిర్దేశం చేశారు. వీటిని పర్యవేక్షించే బాధ్యతను రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కట్టబెట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు వేదికగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. మండలాల్లో సైతం ఈ సభలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఒక మండలం బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి. అలాగే ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి ప్రాజెక్ట్‌లు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోందని.. ఈ వ్యవహారంలో రేవంత్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శలు తిప్పికొట్టేందుకు ఈ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అంతేకాకుండా ఈ సభల వేదిక మీద నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి తదితర పథకాలు అమలును వివరించడం ద్వారా ప్రతిపక్ష విమర్శలు తిప్పికొట్ట వచ్చనే లక్ష్యంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆ పార్టీ తీసుకుంది. అంతేకాకుండా.. ఆయా జిల్లాల్లోని స్థానిక సమస్యలతోపాటు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసే దిశగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందంటూ ఈ సందర్భంగా ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇంకోవైపు రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగడతామంటూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఇందుకోసం భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామంటూ ఆయన ఇప్పటికే మీడియా వేదికగా స్పష్టమైన ప్రకటన చేశారు. అలాంటి వేళ బీఆర్ఎస్ పార్టీ కంటే ముందే భారీ బహిరంగ సభలు నిర్వహించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఆ దిశగా ఆ పార్టీ అగ్రనాయకత్వం వడివడిగా అడుగులు వేస్తోంది.

# కృష్ణా జలాలపై పదేపదే రాజకీయాలు

## పాలమూరు–రంగారెడ్డికి విభజన చట్టంలో ప్రతిపాదన ఏదీ

## పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తోడితే కెసిఆర్ ఏం చేశారు

## కెసిఆర్ 229 టిఎంసిలు చాలని సంతకం పెట్టలేదా?

## బేసిన్లు లేవు..భేషజాలు లేవన్నదే కెసిఆర్

## జగన్‌తో కలసి ఏం మాట్లాడారో బయటపెట్టాలి

## ఆనాడు మేం నిలదీస్తే విమర్శలు చేశారు

## మీడియా సమావేశంలో బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు

**కరీంనగర్, , అక్షరకలం ప్రతినిధి**

కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టీఎంసీలు రావాల్సి ఉంటే.. 299 టీఎంసీలకే ఆయన ఎందుకు అంగీకారం తెలిపారని ప్రశ్నించారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించినప్పుడు ఎవరూ స్పందించ లేదన్నారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని మండిపడ్డారు.. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను పూర్తిగా వాడుకోలేదు. అవసరం ఉన్నప్పటికీ వినియోగించుకోలేదు. అప్పటికే నిర్మాణంలో ఉన్నవాటికి అభ్యంతరం చెప్పొద్దని ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది. ఆ చట్టంలో పాలమూరు–రంగారెడ్డికి పేరే లేదు. పోతిరెడ్డిపాడు ద్వారా 4 టీఎంసీల నీటిని ఏపీకి తరలించారు. దీన్ని గతంలో అడ్డుకోలేదు. కాంగ్రెస్, కేసీఆర్ చేసిన మోసాలు చూస్తే నాకు ఆశ్చర్యం వేసిందని బండి సంజయ్ అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి, కృష్ణా జలాల విషయంలో రెండు రాష్ట్రాల్లో చర్చ జరుగుతుంది.. ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామా ఆడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.ముఖ్యమంత్రి ఇరిగేషన్ విషయంలో అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్ధాలు మాట్లాడారన్నారు. మేము నదీజలాలపై కొట్లాడినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఫీల్డ్ లో లేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అండగా ఉందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ తామే ప్రారంభించామని కాంగ్రెస్ అంటోంది.. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పాలమూరు రంగారెడ్డి పేరు ఎందుకు లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి ఇది మరణశాసనం. వాళ్లే జాతీయ హోదా ఇవ్వలేదు అని లొల్లి చేస్తున్నారన్నారు. రీ ఆర్గనైజ్ యాక్ట్ లో 6 ప్రాజెక్ట్ లు మాత్రమే ఉన్నాయి.. పునర్విభజన చట్టంలో లేని పాలమూరు ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఎలా ఇస్తారు..? అని నిలదీశారు. కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరిగిందన్నారు.. పోతిరెడ్డిపాడు విషయంలో ఆ రెండు పార్టీలు నోరు మెదపలేదు. కేసీఆర్ ప్రకటనలకు పరిమితం అయ్యారని బండి సంజయ్ అన్నారు.. కృష్ణా నది మీ జాగీరా? అణు బాంబు అయితా అన్నాడు కేసీఆర్.. అణుబాంబు కాదు తోక పటాక్ కూడా కాలేదు. ఉమాభారతి సమక్షంలో జరిగిన మీటింగ్ లో 299 టిఎంసిలు కృష్ణా నదిలో వాటా చాలు అన్నారు. దానికి కేసీఆర్ వద్ద సమాచారం లేదు. తెలంగాణకు కృష్ణా జలాల్లో అన్యాయం చేసింది కేసీఆర్? ఈ విషయాన్ని నేనే బయట పెట్టాను.. వెంటనే నేను అన్నది తప్పు అన్నారు కేసీఆర్. ఆంధ్ర వాళ్ళతో కమిట్ అయ్యి.. ఇక్కడ ఉల్టా డైలాగులు కొట్టారు. కాళేశ్వరం అని రూ. లక్ష కోట్లు మింగి కూలేశ్వరం కట్టారు. రెండవ దఫాలో కృష్ణా మీద కన్నేసి.. పాలమూరు రంగారెడ్డి కి సిద్ధమయ్యారు. రూ. 80వేల కోట్ల అంచనాతో మొదలు పెట్టి రూ. 20 వేల కోట్లు ఖర్చు చేశారు. ఇరవై ఏడువేల కోట్లు పెడితే చుక్క నీరు రాలేదు. లిఫ్ట్‌లు రిజర్వాయర్ల కోసం రూ. 80 వేల కోట్లు అని.. ఓ అంచనా లేకుండా రూ. లక్ష 50వేల కోట్లు ఖర్చు అయి ఉంటాయి అన్నారు. కృష్ణా జలాల విషయంలో 2016, 2020 లో రెండుసార్లు అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ జరిగింది. మొదటిసారి మిస్టేక్ అనుకుందాం? రెండోసారి మీటింగ్ 2020 లో జరిగింది?.అప్పుడైనా సరిదిద్దుకోవాలి కదా.. ఆ మీటింగ్ లో కూడా 299 టీఎంసీలకే ఒప్పుకున్నారు.. జగన్ ప్రగతి భవన్ కి వచ్చారు.. ఇద్దరూ కలిసిన విషయం ఫార్మాలిటీ అన్నారు.. ఆనాడు నేను ప్రశ్నిస్తే నన్ను విమర్శించారు. వెంటనే బేసిన్లు లేవు భేషజాలు లేవు అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల జరుగుతుంటే ఆపలేదు. రోజా ఇంటికి పోయి రొయ్యల కూర చేపల పులుసు తిని వచ్చారు. రాయలసీమను రత్నాల సీమ చేస్తా అని చెప్పి.. పెద్దన్న పాత్ర పోషిస్తా అన్నారు. కవిత కూడా ఆ రోజు పట్టుబట్టలు పెట్టారు. ఆరోజు జరిగిన సమావేశంలో ఏమి జరిగిందో కవిత బయటపెట్టాలని బండి డిమాండ్ చేశారు. బీజేపీ అండ ఉంది. కవిత దావత్ వద్దన్నదని నాకు సమాచారం ఉంది. ఇప్పుడు చెప్పాలి? రోజా ఇంట్లో నాన్ వెజ్ తిని తిరుమల యాత్ర రద్దు చేసుకున్నారు. రాయలసీమ ఎత్తిపోతల విషయంలో అన్యాయాన్ని నిరసిస్తూ మేము ఇళ్లపై నల్లజెండాలు ఎగరవేశాం.. అని సంజయ్ వెల్లడించారు.

# బాల్య వివాహాల వల్ల బాలికల భవిష్యత్ నాశనం అవుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఫర్విన్ కౌసర్ అన్నారు.

అక్షర కలం సూర్యాపేట



సూర్యాపేట పట్టణ కేంద్రంలోని ఆర్ టి సి బస్టాండ్ ప్రాంగణంలో గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివహా ముక్త్ అభియాన్ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఫర్విన్ కౌసర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని బాలికలు, 21 సంవత్సరాలు నిండని బాలుర వివాహాలు చట్టవిరుద్ధమని, అటువంటి వివాహాలు నిర్వహించిన వారిపై బాల్య వివాహాల నిరోధక చట్టంఉ2006 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,బాల్య వివాహాల వల్ల బాలికల విద్యకు ఆటంకం కలుగుతుందని, ఆరోగ్య సమస్యలు, మాతృ మరణాలు, శిశు మరణాలు పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి రజిత గోపుమాట్లాడుతూ బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్‌లైన్ 1098, పోలీస్ స్టేషన్ 100, లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, గ్రామాలలో బాల్య వివాహలను అరికట్టెందుకు గ్రామ సర్పంచులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రజలకు అవగాహన కల్పించి బాల్య వివాహాలను నివారించాలని తెలిపారు. ఫస్ట్ ఎడిషనల్ జూనియర్ జడ్జి అపూర్వ రవళి మాట్లాడుతూ బాలికలను చదివించి ఉన్నత స్థానాలకు చేరేంత వరకు వివాహం చేయకూడదని సూచించారు. సెకండ్ ఎడిషనల్ జూనియర్ జడ్జి మంచాల మమతా మాట్లాడుతూ 18 సం ల లోపు ఆడపిల్లలకు వివాహం చేస్తే 2 సం ల శిక్ష, 1 లక్ష రూపాయలు జరిమానా విధించటం జరుగుతుందని ప్రతి ఒక్కరు చట్టాలను గౌరవించాలని కోరారు. ఆర్టీసీ డి ఎం సునీత బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను వివరించారు. అంతకుముందు బాలసదన్ విద్యార్థినిలచే ఆర్థిక స్తోమత లేక ముగ్గురు ఆడపిల్లల తల్లి పెద్ద అమ్మాయి కి బాల్య వివాహం చేయటం ఆ వివాహాన్ని అధికారులు అడ్డుకోని ఆమెను బాల సదన్ లో చేర్పించి జాబ్ వచ్చేంత వరకు ప్రభుత్వమే చదివిస్తుందని ప్రదర్శించిన నాటకం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం లో డి. ఎల్. ఎస్. ఎ నామినేటెడ్ మెంబర్స్ గుంటూరు మధు గారు, నల్లపాటి మమత ,డిప్యూ టీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకటరత్నం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బట్టిపల్లి ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కే.ప్రియదర్శిని, పాల్గొన్నా రు.

# నా కుటుంబాన్ని విడదీయొద్దు

**–జిల్లా కలెక్టర్ కు మొరపెట్టుకున్న యువకుడు**

**–తన కాపురం నిలబెట్టాలని వేడుకోలు**

యాదాద్రి భువనగిరి అక్షరకలం



తాను ప్రేమించి పెళ్లి చేసుకున్న తన భార్య దివ్య పూజను, తన నుండి విడదీయొద్దని, మా ప్రేమ వివాహం ఇష్టం లేని మా అత్త, ఆమె అక్కా చెల్లెళ్ళు తన భార్య ప్రెగ్నెన్సీని తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారని, దాన్ని ఆపివేసి, తన కాపురంను నిలబెట్టి న్యాయం చేయాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా వైద్యాధికారి మనోహర్, జిల్లా స్త్రీ, శిశు సంక్షమ శాఖ అధికారి నర్సింహారావు లకు వేరువేరుగా యువకుడు వినతి పత్రాలు అందజేశారు. సందీప్ చెప్పిన వివరాల ప్రకారం జనగాం జిల్లా కొడకండ్ల మండలం రామారం గ్రామానికి చెందిన సందీప్ రెడ్డి సందీప్, యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన దివ్య పూజలు 2024 నుండి ప్రేమించుకుంటున్నారు. వాళ్ళ ప్రేమను ఇరువర్గాల పెద్దలు అంగీకరించక పోవడంతో గత సంవత్సరం ఏప్రిల్ లో హైదరాబాద్ లోని "ఆర్య సమాజం" లో సందీప్, దివ్య పూజలు స్నేహితుల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. ఆతర్వాత మే లో సందీప్ పేరెంట్స్, వారి ప్రేమను అంగీకరించి రామారం గ్రామం లోని ఫంక్షన్ హాల్లో హిందూ సాంప్రదాయం ప్రకారం సందీప్ దివ్య పూజా ల పెళ్లి చేయడం జరిగింది. పెళ్లి తర్వాత కొత్త జంట ఎనిమిది నెలలుగా హైదరాబాద్ లో కాపురం ఉంటున్నారు. సందీప్ ఒక ప్రైవేటు కంపెనీ లో ఉద్యోగం చేస్తున్నాడు. ప్రస్తుతం దివ్య పూజా ఐదు నెలల గర్భవతి అని తెలిసింది. ఇటీవల క్రిస్మస్ పండుగ కోసం తన భార్యను తన పెద్దమ్మ అయిన మేడి జయంతి ఇంటి వద్ద భువనగిరి లో దించి వెళ్ళానని సందీప్ చెబుతున్నాడు. మా ప్రేమ వివాహం మొదటి నుంచి ఇష్టం లేని మా భార్య తరపు బంధువులు (మా భార్య వాళ్ళ అమ్మ, పెద్దమ్మ, మరియు చిన్నమ్మ,) లు మా భార్య యగు దివ్య పూజా మనస్సు మార్చివేసి, ప్రెగ్నెన్సీ తొలిగించే ప్రయత్నాలు చేస్తున్నారని, విడాకులు ఇవ్వాలని తనపై ఒత్తిడి తెస్తున్నారని సందీప్ ఆరోపించారు. జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు వెంటనే స్పందించి తన కాపురంను నిలబెట్టాలని,తన భార్య ప్రెగ్నెన్సీ తొలగించొద్దని, తన భార్యను తనతో కలిసి కాపురం చేసుకొనుటకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ను సందీప్ కోరుతూ వినతి పత్రం అందజేశారు.

# కౌన్సిల్ తీర్మానం ను బయట పెట్టాలి అని వినతి

అక్షర కలం: చిట్యాల

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు శివనేని గూడెంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ కు సంబంధించి మున్సిపల్ కౌన్సిల్లో తీర్మానం చేశామని ఆ మేరకే అక్కడ డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేశామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య చెప్పడం అసత్యమని ఒకవేళ నిజమైతే కౌన్సిల్ తీర్మాన కాపీని బయటపెట్టాలని టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య డిమాండ్ చేశాడు. ఈ మేరకు ఆయన గురువారం మున్సిపల్ కమిషనర్ను కలిసి విషయం ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందిస్తూ డంపింగ్ యార్డ్ నిర్మాణం కై ఎలాంటి తీర్మానం లేదని దీనిపై రెండు రోజుల్లో పూర్తి వివరణ ఇస్తానని ఆయన చెప్పడం జరిగిందని అన్నారు. కానీ అధికార పార్టీకి చెందిన వ్యక్తి ఈ విధంగా చెప్పడం సరైనది కాదని తమ పార్టీ నాయకులను పార్టీని విమర్శిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. తీర్మాన కాపీ ఉంటే బయట పెట్టాలని లేకుంటే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, నాయకులు జిట్టా బొందయ్య, రుద్రారపు యాదయ్య, కన్నెబోయిన శ్రీశైలం, విటల్ రెడ్డి, పోకల రాములు, పోలేపల్లి సత్యనారాయణ, కందాటి రమేష్ రెడ్డి, బొలుగూరి సైదులు, ఆగు అశోక్, జిట్ట శేఖర్, ఎండి గౌస్ పాల్గొన్నారు..



## పెండింగ్ వీ-హబ్ భవన పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జనవరి 03 అక్షర కలం



వీ-హబ్ భవన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలిపెద్దపల్లి మండలంలోని రంగంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న వీ-హబ్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నూతన వీ-హబ్ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించేలా వీ-హబ్ భవనాన్ని నిర్మిస్తున్నామని, దీని ద్వారా జిల్లాలో మహిళలకు చాలా మేలు చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. వీ-హబ్ కేంద్రంలో మహిళలకు శిక్షణ అందించేందుకు అవసరమైన ఫర్నిచర్, పరికరాలకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ పవన్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుళ్లో దొరికిన నవజాత శిశువు మృతి

యాదాద్రి భువనగిరి అక్షరకలం



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ భశ్వేశ్వర ఆలయం లో వదిలివేసిన శిశువును బుధవారం డాక్టర్ల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే. కానీ దురదృష్టవశాత్తు చికిత్స పొందుతూ ఆ శిశువు గురువారం అర్థరాత్రి మృతి చెందినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా స్త్రీ శిశు సంక్షమ శాఖ అధికారి నర్సింహారావు గురువారం తెలిపారు. పాప హార్ట్ బీట్ తగ్గడం, చలిలో వదిలివేసిన కారణంగా శిశువు శరీరంలో ఉష్ణోగ్రతలు తగ్గడం వల్ల పాప మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పారని నర్సింహారావు తెలిపారు.

**పాపను వదిలివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి...**

పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ భశ్వేశ్వర ఆలయం లో బుధవారం తెల్లవారుజామున అప్పుడే పుట్టిన పాపను వదిలివేసిన వారిని పోలీసులు వెంటనే గుర్తించాలని, వారిపై కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షంచాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్, అధికారులు చూడాలని ఆయన కోరారు.

# కోర్టు నిర్మాణ స్థలంపై న్యాయవాదుల నిరసన

**పెద్దపల్లి పట్టణం లోనే కోర్టు భవనం నిర్మించాలి**

**గుట్ట ప్రాంతంలో కోర్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ న్యాయవాదులు**

పెద్దపల్లి ప్రతినిధి జిల్లా ,జనవరి 08అక్షర కలం

జిల్లా కోర్టు భవన నిర్మాణ స్థలం విషయంలో ప్రభుత్వ వైఖరిని పెద్దపల్లి న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పట్టణంలోనే జిల్లా కోర్టును నిర్మించాలనే ఏకైక డిమాండ్‌తో గురువారం పెద్దపల్లి జిల్లా కోర్టు ముందు న్యాయవాదులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు చింతలఫణి సత్యనారాయణ రెడ్డి,మల్లారెడ్డి రామిరెడ్డి,జూనియర్ న్యాయవాదులు అజయ్ క్రాంతి సింగ్,కోటగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో జిల్లా కోర్టు నిర్మాణ కోసం కేటాయించిన స్థలం గుట్ట ప్రాంతంలో ఉన్నందున కక్షదారులకు మాత్రమే కాదు,న్యాయమూర్తుల సిబ్బందికి,న్యాయవాదులకు కూడా అసౌకర్యంగా ఉంటుందని వివరించారు.ఆ ప్రాంతంలో విపరీతంగా అడవి జంతువులు ఉంటాయని,రక్షణ పరంగా ఏమాత్రం సరికాదని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా కోర్టు నిర్మాణ స్థలం గత నాలుగు సంవత్సరాలుగా వివాదాస్పదంగా ఉందని,ఈ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుపై ఉందని స్పష్టం చేశారు.న్యాయవాదుల అభిష్టానికి వ్యతిరేకంగా పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో స్థలం కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, పెద్దపల్లిలో కావలసినంత ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందిని,అక్కడే కోర్టు నిర్మాణం జరగాలని డిమాండ్ చేశారు. తాము చేస్తున్న పోరాటం న్యాయవాదుల స్వార్థం గురించి కాదని,న్యాయం కోసం వచ్చే కక్షదారులను దృష్టిలో పెట్టుకొనే చేస్తున్నామని స్పష్టం చేశారు.కోర్టు నిర్మాణం అనేది వంద ఏళ్ల వరకు ఉండే పరిస్థితి కాబట్టి,స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు.బార్ కౌన్సిల్‌లో కూడా మెజారిటీ సభ్యులు పెద్దపల్లి లోనే కోర్టు ఉండాలని సూచన చేయడం జరిగిందని,ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వమే పట్టణంలో భూమిని కేటాయించాలని కోరారు.పెద్దపల్లి పట్టణంలోనే జిల్లా కోర్టు నిర్మించేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని,తదుపరి కార్యచరణలో భాగంగా అమరణ నిరాహార దీక్షకు కూడా సిద్ధంగా ఉన్నామని న్యాయవాదులు హెచ్చరించారు.



# క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

అక్షర కలం : చిట్యాల

క్షయ రహిత సమాజం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని డిఎంహెచ్వో పుట్ల శ్రీనివాస్ తెలిపారు. గురువారం నాడు చిట్యాల మండలం వెలిమినేడు లో గల ప్రాథమిక ఆరోగ్యఉప కేంద్రంలో జిల్లా క్షయ నివారణ కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ ఏఐ చెస్ట్ ఎక్స్ రే స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్ ను జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్



జిల్లా క్షయ నివారణ అధికారి, డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి వెలిమినేడు గ్రామ సర్పంచ్ బొంతల చంద్రా రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ క్షయ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో నిర్వహిస్తున్న ఈ క్యాంపు లను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు టీవీ సూపర్వైజర్లు అజయ్ సైదులు వైద్యాధికారులు సమీముద్దీన్ ఉబ్బు నరసింహ తదితరులు పాల్గొన్నారు

# బాలకార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

**అడిషనల్ ఎస్పి రమేష్**

**ఇటుకబట్టీల యాజమాన్యాలు, నిర్వహులకు బాల కార్మిక చట్టాలపై అవగాహన**




నల్గొండ - అక్షర కలం

బాలకార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటమని ఏఎస్పీ రమేష్ హెచ్చరించారు. జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఆదేశాల మేరకు పోలీస్ శాఖ, లేబర్ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇటుకబట్టీల యాజమాన్యాలు, నిర్వహులతో అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలను ఏ రూపంలోనైనా పనిలో పెట్టుకోవడం పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. బాలకార్మికులను పనిలో పెట్టుకున్న యాజమాన్యాలపై బాల కార్మిక నిషేధ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటుకబట్టీలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు చదువు, ఆరోగ్యం, భద్రత కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని పేర్కొంటూ, పిల్లలను పనిలో పెట్టకుండా ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. బాలకార్మికులను పనిలో పెట్టుకున్నట్లు సమాచారం అందిన పక్షంలో, పోలీస్ శాఖ మరియు లేబర్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి సంబంధిత యాజమాన్యాలపై చైల్డ్ లేబర్ యాక్ట్, జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో బాలకార్మిక వ్యవస్థకు పూర్తిగా చెక్ పెట్టేందుకు ప్రజలు కూడా బాధ్యతగా సహకరించాలని, ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 1098 చైల్డ్‌లైన్ లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లలు వెట్టి చాకిరీకి గురవుతున్నట్లు లేదా బాలకార్మికులుగా పనిచేస్తున్నట్లు ఎక్కడైనా గమనించినట్లయితే, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని జిల్లా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ కృష్ణయ్య, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ అరుణ, వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారి హరిత, మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అరుంధతి, ఏ.హెచ్.టి.యూ ఎస్ఐ రంగారెడ్డి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు నష్టపరిహారం అందించాలి- కలెక్టర్ కు వినతి



యాదాద్రి భువనగిరి అక్షరకలం

యాదాద్రి భువనగిరి జిల్లా లో గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు నష్టపరిహారం, ప్రభుత్వ సంక్షమ పథకాలు అందించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతు రావుకు, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక మంది అట్రాసిటీ కేసుల బాధితులకు కొంత వరకు పరిహారం అందిందని ఆయన అన్నారు. మిగిలిన పరిహారం, ప్రభుత్వ సంక్షమ పథకాలు వెంటనే అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన వారిలో నాయకులు నల్ల కృష్ణ తదితరులు ఉన్నారు.

# పరువు నష్టం కేసులో విశాఖ కోర్టుకు లోకేశ్

**అనంతరం పార్టీ కార్యాలయంలో**

**అర్జీల స్వీకరణ**

విశాఖపట్నం

సాక్షి దినపత్రిక మీద ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసులో బుధవారం క్రాస్ ఎగ్జామినేషన్ జరిగింది. విశాఖపట్నం 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో ఈ విచారణ సాగింది. కేసు విచారణ నిమిత్తం నిన్న విశాఖపట్నం వెళ్లిన మంత్రి నారా లోకేష్ ఇవాళ జిల్లా కోర్టుకు హాజరై, సాక్షి తరఫు న్యాయవాదులు నిర్వహించిన క్రాస్ ఎగ్జామినేషన్‌కు సమాధానమిచ్చారు. ఈ కేసుకు సంబంధించి ఇది మూడోసారి జరిగిన క్రాస్ ఎగ్జామినేషన్ కావడం విశేషం. విచారణ అనంతరం, 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి కేసును ఈ నెల 21వ తేదీకి వాయిదా వేశారు. ఇలా ఉండగా, 2019లో 'సాక్షి' దిన పత్రికలో ప్రచురితమైన కథనంపై లోకేష్ కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. సదరు కథనం తప్పులు, కుట్రతో కూడుకున్నదని, ఇది.. తన పరువుకు నష్టం కలిగించే విధంగా ఉందని లోకేష్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇందుకు లోకేష్ రూ.75 కోట్ల పరిహారం డిమాండ్ చేస్తూ కోర్టుకెక్కారు. ఈ కేసు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. పత్రిక యాజమాన్యం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి సంబంధించినది కావడంతో మరింత ఆసక్తికరంగా మారింది. తదుపరి విచారణలో కేసు కీలక దశకు చేరుకోనుంది. కోర్టు పని మీద తాను విశాఖకు చేరుకున్న విషయాన్ని మంత్రి నారా లోకేష్ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అనంతరం విశాఖ పార్టీ కార్యాలయానికి చేరుకుని ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు..

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

### ప్రపంచ మనుగడకు

# సవాల్‌గా ట్రంప్ !

అమెరికా ఇతర దేశాల మీద దాడిచేస్తే...కారణాలు ఉంటాయి. కానీ ఇతర దేశాలు దాడి చేస్తే అది తప్పంటాడు. ఎవరి కారణాలు వారికి ఉంటాయి. అయితే ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయ్యాక టెంపరితనం పెరిగింది. ప్రపంచంలో పెద్దన్న పాత్ర పోషించాలని చూస్తున్నారు. సామ్రాజ్యవాద విస్తరణ కాంక్ష కనిపిస్తోంది. తన కనుసన్నల్లో అన్ని దేశాలు నడవాలన్న నిరంకుశ రాజరికం కనిపిస్తోంది. ఏ దేశం కూడా తన కనుసన్నల్లోనే నడవాలను హుంకరిస్తున్నారు. పన్నుల టారిఫ్‌లతో విరుచుకు పడుతున్నారు. మొత్తంగా రెండురకాలుగా ట్రంప్ ప్రపంచాన్ని గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్నారు. చెప్పినట్లు వింటే టారిఫ్‌ల బాదుడు ఉండదు. చెప్పినట్లు వినకుంటే టారిఫ్‌లు విధిస్తున్నారు. ఈ క్రమంలో చైనా,భారత్ వంటి దేశాలపై పన్నులతో విరుచుకు పడుతున్నారు. ఇలా కాని పక్షంలో బడిత ఉన్నోడిదే బర్రె అనే సామెతలో వెనిజువెలా లాంటి దేశాలపై సైనిక దాడికి దిగుతున్నాడు. ఇప్పటికే ఇరాన్, ఖతార్, సిరియాలపై విరుచుకుపడి బాంబులు వేశారు. వెనెజువెలాను తామే పాలిస్తామని చెప్పడం ఏరకమైన న్యాయం అన్నది అర్థం కాదు. ప్రపంచంలో సైనిక పాటవశక్తి ఉంటే ఏ దేశం మీదయినా దాడి చేయవచ్చా అన్న సందేహాలు వస్తున్నాయి. అలా అయితే మన దేశం నుంచి విడిపోయిన పాక్, బంగ్లా దేశ్‌లపై మనం కూడా దాడి చేసి భారత్‌లో కలిపేసుకుని, అఖండ భారత్ కలను సాకారం చేసుకోవచ్చు. అందుకు కొన్నిదేశాల మద్దతు అంటే, అమెరికాను ఎదిరించే దేశాల మద్దతు కూడగడితే చాలన్నమాట. భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న పాక్‌కు బుద్ధి చెప్పేందుకు దాడి చేస్తే అడ్డుకోవాలని ట్రంప్ చూశారు. తానే పాక్, భారత్ యుద్ధాన్ని ఆపానని అంటాడు. ఉక్రెయిన్, రష్యాల మధ్య యుద్ధం వద్దని పెత్తనం చెలాయిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేయవద్దని అంటాడు. ఇలా ట్రంప్ తన తలకెక్కిన అహంకారంతో వ్యవహరిస్తున్నాడు. నిజానికి ఇప్పుడు భారత్ బంగ్లాదేశ్‌పై దాడి చేయాలి. అక్కడ మైనార్టీ హిందువులను ఊచకోత కోస్తున్నందుకు కలగచేసుకోవాలి. కానీ ఇది అంతర్జాతీయ సమస్య అవుతుంది. అదే అమెరికా వెనెజువెలాపై దాడిచేసి, ఆ దేశ అధ్యక్షుడిని పట్టుకుని వెళితే ఏ దేశం కూడా అడ్డుకోలేక పోయింది. దీంతో లాటిన్ అమెరికాలోని వెనిజులా ప్రస్తుతం ఒక విచిత్ర పరిస్థితిలో ఉంది. జనవరి మూడవ తేదీన రాజధాని కారకాస్ పై దాడి చేసిన అమెరికా నిద్రలో ఉన్న అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణి సిసిలీ ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి ఏకంగా అ÷–ఎరికాకే తీసుకుపోయింది. నార్కో టెర్రరిస్టు అని అభియోగం మోపి న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టింది. తాను వెనిజులా అధ్యక్షుడినని, ఎలాంటి నేరం చేయలేదని మదురో కోర్టులో చెప్పాడు. తదుపరి ఏం జరుగుతుందో తెలియదు. తామే వెనిజులాను నడిపిస్తామని ట్రంప్ ప్రకటించాడు. అంతర్జాతీయ సంస్థలు ఏం చేస్తున్నాయో తెలియడం లేదు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక తమకు సహకరించకపోతే మదురో కంటే ఎక్కువగా అనుభవించాల్సి వస్తుందని ట్రంప్ ఆమెను కూడా బెదిరించాడు. అయితే అంతర్జాతీయంగా వస్తున్న సమాచారం మేరకు . వెనిజులా లోని చమురు నిక్షేపాలను ఆక్రమించుకోవడం అమెరికా ఎత్తుగడగా ఉంది.. అమెరికా చర్యను ఐరాస ఖండించింది. మదురోను ఎలా పట్టుకున్నారు, అందుకు అనుసరించిన పద్ధతేమిటి అనే అంశాలు ఎలా ఉన్నా ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాల్సిన అవసరం మాత్రం ఉంది. దీనిపై ప్రపంచ దేశాలను కూడాగట్టాల్సి ఉంది. ముదురో అపహరణ సమయంలో జరిగిన ప్రతిఘటనలో 80 మంది మరణించారని, వారిలో 32 మంది క్యూబన్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ నియంత అడాల్ఫ్ హిట్లర్ కూడా యూదుల మారణకాండకు పాల్పడ్డాడు. నరమేధం సృష్టించాడు. గ్యాస్ ఛాంబర్‌లు పెట్టి లక్షల మందిని పొట్టన పెట్టుకున్నాడు. అనేక దేశాలను ఆక్రమించుకుంటూ పోయినా ప్రజాస్వామిక ముసుగు వేసుకున్న దేశాలేవీ అడ్డుకోలేదు. అప్పట్లో



అమెరికా ఆయుధాలు కూడా అందించింది. అయితే రష్యా అధినేత స్టాలిన్ నాయకత్వంలో ప్రతిఘటించిన తరవాతనే హిట్లర్ ఆత్మహత్య చేసుకొని దిక్కులేని చావు చచ్చాడు. ఇండియాలో కూడా బ్రిటిషర్లు ఇలాగే వ్యవహరించాలరు. అంతకు ముందు మొగలులు కూడా దాడులు చేసి హిందూ ఆలయాలను ధ్వంసం చేసి ప్రజలను ఊచకోత కోశారు. మతమార్పిళ్లు చేశారు. తెలంగాణలో నైజాం నిరంకుశ రజాకార్లు కూడా ప్రజలను ఊచకోత కోశారు. ఇవన్నీ కూడా హిట్లర్‌ను మించి జరిగాయి. కాశ్మీర్‌లో మారణహోమం చూశాం. మతమార్పిళ్లు చూశాం. ఊచకోతలు చూశాం. ఇకపోతే దేశాన్ని ముక్కలు చేసేలా బ్రిటిషర్లు కుట్రలు చేశారు. అయితే ఇప్పుడు ప్రపంచ వ్యవస్థ మారంది. ఆధునిక ప్రపంచంలో ఇటీవల ఉక్రెయిన్‌పై రష్యా దాడిని, ఇప్పుడు వెనిజువెలాపై అమెరికా దాడిని చూస్తున్నాం. ఈ రెండు దేశాలు సైనికంగా బలంగా ఉండడంతో తమను ఎవరేమీ చేయలేరన్న ధీమాతో దాడులకు తెగించారు. చరిత్రను చూస్తే ప్రజాస్వామ్యం, మానవ హక్కుల గురించి ప్రపంచానికి నిత్యం నీతిసూత్రాలను బోధించే అమెరికా అడుగడుగునా వాటిని ఉల్లంఘించడం చూస్తున్నాం. తమ దారికి రాని వారిని ఏం చేస్తామో ఇది ప్రారంభం మాత్రమే అని మదురో అపహరణ తరువాత ట్రంప్ చెప్పాడంటే రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని దాడులు చూడాల్సి వస్తుందో, ప్రపంచానికి ఎలాంటి ముప్పురానుందో అన్నది ప్రపంచ దేశాలు ఆలోచించాల్సి ఉంది. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ రూపంలో ఉన్న అమెరికన్ ఫాసిస్టు శక్తిని నిలువరించేది ఎవరనేదే కాలమే చెప్పాలి. తమ తదుపరి లక్ష్యం మెక్సికో, కొలంబియా, క్యూబా అని కూడా ట్రంప్ చెప్పాడు. ట్రంప్ సామ్రాజ్య విస్తరణ కాంక్ష వెనిజులా ఉదంతం స్పష్టం చేసింది. అంతకు ముందు డెన్మార్క్ స్వయంపాలిత గ్రీన్‌లాండ్ తమకు కావాలని చెప్పిన సంగతి తెలిసిందే. అది కూడా త్వరలోనే స్వాధీనం చేసుకునేదాకా వదిలేట్టుగా లేదు. కెనడాను కూడా ఇలాగే బెదరించాడు. ఏది కావాలంటే దాన్ని స్వాధీనం చేసుకొనే ట్రంప్ తరహా సామ్రాజ్యవాదం ముదరితే మళ్లీ బ్రిటిష్ తరహా సామ్రాజ్యం అమెరికా ప్రారంభిస్తుందా అన్న ఆందోళన కలుగుతోంది.

# సమస్యలు లేని పట్టణంగా నల్గొండను తీర్చిదిద్దుతాం

**-నల్గొండ మున్సిపాలిటీ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు**

**-సీఎం, మంత్రులకు కృతజ్ఞతలు**

**-రాష్ట్ర రోడ్డు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**-మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి**

**-జరగనున్న మేయర్ ఎన్నికల్లో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు తొలి మేయర్ రానున్నారని వెల్లడి**

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

సమస్యలు లేని పట్టణంగా నల్గొండ ను తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్డు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గురువారం ఆయన నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అన్నేశ్వర గుట్ట వద్ద అమృత్ 2 పథకం కింద కోటి నలభై ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 1100 కిలో లీటర్ల తాగునీటి ట్యాంకును ప్రారంభించారు. మూడు కోట్ల 14 లక్షల 60000 వ్యయంతో వల్లభరావు చెరువు సుందరీ కరణ పనులకు శంకుస్థాపన చేశారు. లెప్రసీ కాలనీలో 3 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు.లతీఫ్ సాబ్ గుట్ట సమీపంలో 50 లక్షల రూపాయల



టిఏ టియుఎఫ్ ఐడిసి నిధులతో నిర్మించిన ఎస్ ఈ 2 యూనిట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. 68.83 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరించనున్న మోతికుంట పనులకు శంకుస్థాపన చేశారు.నూతనంగా ప్రారంభించిన ఎస్ఈ కార్యాలయం వద్ద మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ సమావేశాలలో నల్గొండ మున్సిపాలిటీని మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు చేస్తూ బిల్లు పాస్ చేయడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మేలో జరగనున్న మేయర్ ఎన్నికల్లో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు తొలి మేయర్ రానున్నారని ఆయన వెల్లడించారు. నల్గొండ పట్టణంలో 272 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నీటి సరఫరా పథకాలను చేపట్టడం జరిగిందని, 53 కోట్ల రూపాయలతో టి యుఎఫ్ ఐడిసి ద్వారా రోడ్లు, మురికి కాలువల నిర్మాణం పనులు జరుగుతున్నాయని, మరో 109 కోట్లతో సి సి రోడ్లు, 9 కోట్ల రూపాయలతో పట్టణం నలువైపులా సబ్ స్టేషన్లను చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా గురువారం రెండు సబ్ స్టేషన్లు ప్రారంభించుకోవడం జరిగిందని ఆయన



తెలిపారు. అలాగే 900 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు చేపట్టనున్నామని, మార్చిలోపు లతీఫ్ సాబ్ గుట్ట పనులను పూర్తి చేస్తామని, అలాగే బ్రహ్మంగారి గుట్ట వద్ద అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, ఎవరు ఊహించని రీతిలో నిధులను తీసుకువచ్చి నల్గొండ ను అభివృద్ధి చేస్తున్నామని, భవిష్యత్తులో నల్గొండను స్మార్ట్ సిటీగా చేయాలన్నదే తన సంకల్పమని అన్నారు. కార్పొరేషన్ కావడం వల్ల నల్గొండకు రాష్ట్ర ప్రభుత్వం నుండే కాకుండా కేంద్రం ద్వారా నిధులు వస్తాయని, నల్గొండ టౌన్ ను మోడల్ టౌన్ గా చేయాలన్నదే తన లక్ష్యమన్నారు. 27 కోట్ల రూపాయలతో సెంట్రల్ లైటింగ్ పనులు సైతం పూర్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో నల్గొండ పట్టణాన్ని సమస్యలు లేని పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిలో భాగంగా 60 వేల కోట్లతో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ,20వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల ప్రణాళిక నడుస్తున్నదని, మన్ననూరు, శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ వంటి వాటిని చేపట్టడం జరిగిందని మంత్రి వెల్లడించారు. లెప్రసి కాలనీ వద్ద ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి కాంపౌండ్ వాల్ మంజూరు చేశారు.మోతికుంట అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి భవనానికి కలర్లు, ఫ్యాన్, బొమ్మలు మంజూరు చేశారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి, ఇతర అధికారులు,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బాగోని రమేష్ గౌడ్, ప్రజారోగ్య పర్యవేక్షక ఇంజనీర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

## జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అడ్ హాక్ కమిటీ నియామకం

మందమర్రి/ చెన్నూరు జనవరి 08 అక్షర కలం ప్రతినిధి:-



తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని క్షత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సంస్థాగతంగా చేపడుతున్న మార్పులలో భాగంగా, రెండు రోజుల క్రితం రాష్ట్ర యువజన విభాగం కమిటీని రద్దు చేశారు. ఆ కమిటీ స్థానంలో, 30 రోజుల పాటు విధులు నిర్వహించే విధంగా యువజన విభాగం అడ్ హాక్ కమిటీని నియమించేందుకు గురువారం నిర్ణయం తీసుకున్నారని, ప్రకటనలో తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుంచే క్రియాశీలకంగా పనిచేస్తున్న కొంతమంది సభ్యులతో ఈ అడ్ హాక్ కమిటీని ఏర్పాటు చేసి, వారి పేర్ల జాబితా ప్రకటించారు. బాధ్యులుగా నియమించబడతారని ఆయా నియోజకవర్గాల్లో యూత్ వింగ్ బలోపేతం చేయడం, పార్టీ కోసం సమాజం కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉన్న యువతను పార్టీలోకి ఆహ్వానించడం, వారిలోంచి ఉత్సాహవంతులైన వారి జాబితాను కేంద్ర పార్టీ కార్యాలయానికి అందించడం వంటి బాధ్యతలను నిర్వర్తించనున్నారని తెలిపారు.

## చండూరులో పిచ్చి కుక్క బీభత్సం

**13 మందికి గాయాలు**

**భయంతో వణికిపోయిన పట్టణ వాసులు**

**నల్లగొండ ఆసుపత్రికి బాధితుల తరలింపు**

అక్షరకలం, చండూరు

చండూరు మున్సిపాలిటీలో గురువారం రోజు ఒక్కసారిగా కలకలం రేగింది.ఒక పిచ్చి కుక్క పట్టణ నడిబొడ్డున స్వైరవిహారం చేస్తూ... కనిపించిన వారిపై దాడి చేయడంతో స్థానికులు భయంతో పరుగులు తీశారు.ముఖ్యంగా జనం రద్దీగా ఉండే కస్తాల రోడ్డు చౌరస్తా మరియు యూనియన్ బ్యాంక్ పరిసర ప్రాంతాల్లో ఈ కుక్క బీభత్సం సృష్టించింది. ఉదయం సమయంలో రోడ్డుపై వెళ్తున్న పాదచారులను, వాహనదారులను లక్ష్యంగా చేసుకుని కుక్క దాడి చేసింది.ఈ



ఘటనలో సుమారు 13 మందికి పైగా తీవ్ర గాయాలయ్యాయి. కుక్క దాడిని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై, క్షతగాత్రులను హుటాహుటిన చండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య సిబ్బంది యాంటీ రెబిస్ ఇంజెక్షన్లు ఇచ్చి పదిమందిని మెరుగైన చికిత్స కోసం నల్లగొండకు తరలించినట్లు స్థానిక వైద్యాధికారి మాస రాజు తెలిపారు. పిచ్చి కుక్క దాడితో హడలిపోయిన స్థానికులు, చివరికి ధైర్యం చేసి దానిని వెంబడించి పట్టుకుని హతమార్చడంతో కథ సుఖాంతమైంది. అయితే...పట్టణంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని, మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## 2047 విజన్ డాక్యుమెంటరీనే ప్రధాన లక్ష్యం

**-రైతులకు సాంకేతిక సలహాలను అందించాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులదే**

**-ఉద్యాన శాఖ ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**-రైతు సంఘాలకు 15 లక్షల నుంచి 30 లక్షల వరకు వ్యాపారం చేసుకోవడానికి రుణ సదుపాయం**

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ సురేంద్రమోహన్**


అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

రైతుల ఆదాయం పెంచడమే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఏ. సురేంద్రమోహన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో కలిసి వ్యవసాయ, హార్టికల్చర్, మార్కెటింగ్ సహకార శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతులకు అదనపు ఆదాయం పెంచడమే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. 2047 విజన్ డాక్యుమెంటరీ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి, ఆదాయం పెంచదానికి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రధాన లక్ష్యంగా వ్యవసాయ రంగంలో సాగు విస్తీర్ణం, పంటల దిగుబడి, నాణ్యమైన విత్తనాల సరఫరా, ఎరువులు పురుగుమందుల లభ్యతపై క్షత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని తెలిపారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలను సమయానుకూలంగా అందించాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులదేనని అన్నారు. ఉద్యాన పంటల విస్తరణ, నర్సరీల అభివృద్ధి, సూక్ష్మ సాగునీటి పద్ధతుల అమలు, పంట అనంతర నిర్వహణపై ఉద్యాన శాఖ ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారి పై ప్రభుత్వ స్థలము ఉంటే ప్రతి 50 కిలోమీటర్ల కు ఒక ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేసుకోవాలని రైతులకు ఆదాయం పెరిగే విధంగా అవకాశం కల్పించాలని, అప్పుడే నల్గొండ హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చెందుతుందన్నారు.రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్పిఓ లు) బలోపితం చేయడం ద్వారా రైతులకు న్యాయమైన ధరలు లభిస్తాయని, రైతు సంఘాలకు 15 లక్షల నుంచి 30 లక్షల వరకు వ్యాపారం చేసుకోవడానికి రుణ సదుపాయం కల్పిస్తామన్నారు.జిల్లాలో ఆర్గానిక్ పంటల వ్యవసాయం చేసే రైతులు 300 మంది ఉన్నారని, త్వరలో ఆర్గానిక్ రైతుల కు ఒక యాప్.ను ప్రవేశపెట్టబోతున్నామని, రైతులు అదనపు ఆదాయం రావడానికి ఆర్గానిక్ పంటల వైపు వెళ్లాలని సూచించారు. సహకార కోపరేటివ్ మార్కెటింగ్ శాఖ రైతు ఉత్పత్తులకు న్యాయమైన ధరలు కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. రాష్ట్రంలో రబీ పంటకు యూరియా కొరత లేదని, ఫర్టిలైజర్ యాప్ ద్వారా అందరికి అందుతున్నదని, యూరియా పై ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. యూరియా ఎప్పుడు



కావాలంటే అప్పుడు తీసుకోవచ్చుని, ఎక్కడైనా కొనవచ్చి, స్లాట్ బుక్ చేసుకుని యూరియా దర్జాగా తీసుకోవచ్చని యూరియా విషయంలో రైతులు చాలా సంతోషంగాఉన్నారన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు అన్ని అంశాలపై క్షత్రస్థాయిలో అధికారులు తో సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలో యూరియ ఇతర అన్ని పథకాల పై అధికారులతో సమీక్షంచి రైతులకు పూర్తి స్థాయిలో అందేలా పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, డిసిఓ పత్య నాయక్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, హార్టికల్చర్ అధికారి సుభాషిని హాజరయ్యారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక




# జాతీయ రహదారిని 8 లైన్లుగా విస్తరిస్తాం : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**చిట్యాల : అక్షర కలం**

65వ నెంబర్ జాతీయ రహదారిని 8 లైన్లుగా విస్తరణ చేస్తామని తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల, సినీ ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు గురువారం రోజున నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65వ నెంబర్ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణ కోసం 17 బ్లాక్ స్పాట్స్ గుర్తించి బ్లాక్ స్పాట్ ఉన్న ప్రాంతాలలో ప్రస్తుతం విస్తరణ పనులు జరుగుతున్నాయి అన్నారు. జాతీయ రహదారిపై ఉన్న వనస్థలిపురం, అబ్దులపూర్ మెట్, ఆర్ ఎఫ్ సీ వద్ద కూడా పనులు జరుగుతున్నాయి అని , సంక్రాంతి కి వెళ్లే వారికి ఇబ్బంది లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని అన్నారు గత ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా 9 లక్షల 97 వేలకు పైగా వాహనాల రాకపోకలు జరగాయని, గత



సంవత్సరం పడినటువంటి ఇబ్బందులు దృష్ట్యా ఈసారి ప్రత్యేక ఏర్పాట్లు చేశాం అని అన్నారు. తెలుగు రాష్ట్రాలలో ఘనంగా జరుపుకునే సంక్రాంతి పండుగకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేస్తామని అన్నారు. పెద్ద కాపర్తి, చిట్యాల, కోర్లపహాడ్ ప్రాంతాలలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రయాణికులు ప్రశాంత వాతావరణంలో వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నాం అని, జిల్లా కలెక్టర్,ఎస్ పిలు రవాణా శాఖ సమన్వయంతో ట్రాఫిక్ జామ్ లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశించామని అన్నారు. 65వ జాతీయ నెంబర్ రహదారిని 8 లైన్లుగా విస్తరించడానికి డీపీఆర్ సిద్ధం చేశామని, మార్చిలో టెండర్లు పిలుస్తాం అని త్వరలోనే పనులను ప్రారంభించి అభివృద్ధి చేస్తామని అన్నారు అంతేకాకుండా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నలగొండ కార్పొరేషన్ గా మారడం ఎంతో శుభవార్త అని, జనాభాపరంగా, అభివృద్ధి పరంగా, నలగొండ మిర్యాలగూడ ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయని నలగొండను కార్పొరేషన్ గా ప్రకటించడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్,ఎస్ పి శరత్ చంద్ర పవార్, పాల్గొన్నారు....

# దాసి నాగరాజుకు సంత్ రవిదాస్ ఆలయ కమిటీ శుభాకాంక్షలు

**కుత్బుల్లాపూర్/ అక్షరకలం**



కత్బుల్లాపూర్ కి చెందిన సంత్ రవి దాస్ ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు డాక్టర్ దాసి నాగరాజును నిజాంపేట్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసి నాగరాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పలు సమస్యల పరిష్కారం గురించి ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు వివరించారు. దీంతో స్పందించి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని దాసి నాగరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కమలాకర్, ట్రాఫిక్ పోలీస్ ప్రకాష్, వెంకట్, మణికంఠ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ సమయంలో భద్రతా నియమాలు పాటించండి

**స్పీడో మీటర్లకు అమ్మ నాన్న స్టిక్కర్లను అంటించండి**

**జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి, 08)**



నారాయణపేట జిల్లా కేంద్రం లో జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో పాల్గొన్నారు రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. జనవరి 1 నుండి ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో విద్యార్థులచే మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్బంగా విద్యార్థులనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ..... మన దేశం లో ప్రతీ సెకండ్ కు ఒక అక్సిడెంట్ జరుగుతుందని, భద్రతా నియమాలు పాటిస్తే చాలా వరకు ప్రమాదాల నుండి తప్పించుకోగల్గుతామని తెలిపారు. పేరెంట్స్ డ్రైవింగ్ చేసేటప్పుడు పిల్లలను, యువకులు డ్రైవింగ్ చేసేటప్పుడు ఇంట్లో తల్లిదండ్రులను గుర్తు పెట్టుకోవాలన్నారు. ఆక్సిడెంట్ వల్ల తనకు ఎంతో ఇష్టమైన క్రికెట్ ను దేశ జట్టులో ఆడే అవకాశం కోల్పోయానని మంత్రి తన స్వీయ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. మనం భద్రతా నియమాలు పాటించినా ఎదుటి వారు సేఫ్టీ గా రాకపోతే ఇరువురికి ప్రమాదమని తెలిపారు. మన శరీరం లో ప్రతీ అవయవం ముఖ్యమని అందుకే మనం డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి సేఫ్టీ నియమాలు పాటించాలన్నారు. బైక్ లు నడిపేటప్పుడు స్పీడో మీటర్ లకు అమ్మా, నాన్న అని ఉండే విధంగా స్టికర్లను అంటించాలని రవాణా అధికారులకు సూచించారు. లక్ష స్టికర్లకు తానే స్వయంగా డబ్బులు ఇస్తానని, వాటిని ప్రింట్ చేయించి ప్రతీ బైక్ కు అంటించాలని అధికారులను ఆదేశించారు. యువకులు బైక్ లపై స్టంట్లు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కోట శ్రీనివాసరావు,బాబు మోహన్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,అజహరుద్దీన్ వంటి ప్రముఖుల కుమారులు కూడా రోడ్డు ఆక్సిడెంట్ లో మృత్యువాత పడ్డారని మంత్రి గుర్తు చేశారు.

# కోడిపందెంలు ఆడుతున్న స్థావరంపై పోలీసుల దాడులు: మరికల్ ఎస్సై రాము



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి, 08)**

మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ చిత్తనూర్ గ్రామ శివారులో గురువారం కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని కోడిపందాలు ఆడుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్, మరికల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 19 మందిని పట్టుకొని వారి వద్ద నుండి 3 కోడిపుంజులను, 14 ద్విచక్ర వాహనాలను, 15వేల రూపాయలను, 16 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించి గేమింగ్ ఆక్ట్ పై 19 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మరికల్ ఎస్సై రాము తెలిపారు. మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా కోడిపందాలు ఆడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాము హెచ్చరించారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలపై అధికారులతో ముందస్తు సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ హైమావతి

**అక్షర కలం, సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి, జనవరి 8 :**

ఇంటర్మీడియట్ పరీక్షలను ఎలాంటి మాస్ ప్రాక్టీస్ కు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలపై సంబంధిత అధికారులతో ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జిల్లాలో ఈ సంవత్సరం 20 వేల 41 మంది ఇంటర్మీడియట్ మొదటి మరియు రెండవ సంవత్సరం విద్యార్థులు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 42 పరీక్ష కేంద్రాల ద్వారా పరీక్షలు రాయనున్నారని అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి



సంవత్సరం విద్యార్థులు 9946 మంది మరియు రెండవ సంవత్సరం విద్యార్థులు 10095 పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. అందుకు అవసరమైన ఏర్పాట్లను ఇప్పటికే చేయడం జరిగిందని పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల కేటాయించిన విధులను 100% నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా ప్రశ్నాపత్రాలను భద్రపరచడం మరియు పరీక్ష కేంద్రాలకు తరలించడం, పరీక్షలు పూర్తయిన తర్వాత పోస్ట్ ఆఫీస్ లకు జవాబు పత్రాలు తరలించడం మరియు పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం పోలిశాఖ బాధ్యత అని అన్నారు. త్రాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ శాఖ వారిని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, అడిషనల్ డిసిపి కుషాల్కర్, డిఆర్డిఓ నాగరాజమ్మ, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఈ ఎలక్ట్రిసిటీ చంద్రశేఖర్, సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ భవభూతి, ఏఎమ్ వీఐ శ్రీకాంత్ రెడ్డి, ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణ విభాగం అధికారులు, ఈఈ ఆర్డబ్ల్యూఎస్, పోస్టల్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విఎన్ఆర్ కళాశాల ఆదీనంలోని పార్క్ స్థలాన్ని కాపాడండి

**- మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కు ఆకుల సతీష్ ఫిర్యాదు**

**కుత్బుల్లాపూర్/ అక్షరకలం**

జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి బాచుపల్లి సర్వే నెంబర్ 142, 143, 144లో దాదాపు 3 ఎకరాల విఎన్ఆర్ కళాశాల పార్క్ స్థలంను కాపాడాలని కోరుతూ మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి, బాచుపల్లి ఎమ్మార్వో వాణి రెడ్డికి ఆకుల సతీష్ బృందం ఫిర్యాదు చేశారు. అనంతరం ఆకుల సతీష్ మాట్లాడుతూ.. గత ప్రగతినగర్ గ్రామపంచాయతీ సమయం నుంచి అభివృద్ధి చేయగా నిజాంపేట్ కార్పొరేషన్ ఏర్పడ్డాక కోట్ల రూపాయలు వెచ్చించి పార్కుగా అభివృద్ధి చేశారని, కానీ 2023 సెప్టెంబర్ 15న సీలింగ్ భూమి కాదు మా పట్ట భూమి అని స్పీడ్ విద్యుత్ సంస్థ రాత్రికి రాత్రే పార్కు మొత్తం కబ్జా చేసుకుని పెన్సింగ్ వేయడమే కాకుండా ఈ స్థలంలో షాపుల నిర్మాణం, అనుమతుల కోసం ప్రయత్నం చేస్తున్న తరుణంలో సీలింగ్ భూమి పార్కుగా రూపాంతరం చెందిందని వివరించారు. కాబట్టి పార్కు స్థలాన్ని కాపాడాలని దానికి సంబంధించిన రికార్డులు పరిశీలించడమే కాకుండా ఏడి సర్వే చేసి రక్షించడానికి చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేసినట్లు సతీష్ తెలిపారు. 1973 ల్యాండ్ సీలింగ్ యాక్ట్ లో భాగంగా సర్వే నెంబరు 142, 143, 144 బాచుపల్లి వీఎన్ఆర్ కాలేజ్ పక్కనే స్థలంలో సీలింగ్ భూమి ప్రభుత్వానికి



16 వేల గజాలు రావడం జరిగిందని, సీలింగ్ భూమి కానీ మిగతా స్థలాల్లో నిర్మాణాలు పూర్తి చేసుకొని, పార్క్ గా ఉన్న స్థలం కూడా మాదే అని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ఆర్డీవో తప్పుడు ఉత్తర్వులు సర్వే రిపోర్ట్ ఆధారంగా పార్కు స్థలాన్ని అప్పటి బీఆర్ఎస్ మేయర్ భర్త, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల సహకారంతో రాత్రి స్థలాన్ని కబ్జా చేసి స్పీడ్ విద్యుత్ సంస్థ ఫెన్సింగ్ వేయడం జరిగిందని ఆరోపించారు. దీనిపై గతంలోనే కలెక్టర్ కి ప్రభుత్వానికి చెందిన పార్క్ స్థలం సీలింగ్ భూమిని మళ్లీ రికార్డులు పరిశీలించి సర్వే చేసి సీలింగ్ భూమి అయిన విఎన్ఆర్ పార్క్ స్థలాన్ని కాపాడాలని ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇటీవలి కాలంలో దీనిపై హైడ్రాకు కూడా పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేశామని, కానీ ప్రస్తుత కమిషనర్ ఈ పార్క్ స్థలంలో స్పీడ్ విద్యుత్ సంస్థ చెట్లను నరికి వేయడమే కాకుండా షాపులో ఏర్పాటు చేస్తున్న కూడా సహకరిస్తున్నారని, అంతే కాకుండా నిజాంపేట్ మేయర్ భర్త సహకారంతో ఇంటి నెంబర్ తీసుకోవడానికి అనుమతులు ప్రయత్నం చేస్తున్న తరుణంలో సీలింగ్ భూమి అయినా పార్క్ స్థలాన్ని సర్వే చేసి గుర్తించడమే కాకుండా, పార్కును పునరుద్ధరించి ప్రజా అవసరాలకు వినియోగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్, ఈశ్వర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ల సొంతింటి కలను నెరవేర్చిన మహాత్ముడు కెసిఆర్

**కుత్బుల్లాపూర్/ అక్షరకలం**

ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి కలను నిజం చేసి చూపిన మహనీయుడు మాజీ సీఎం కేసీఆర్ అని బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కొనియాడారు. జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి బాచుపల్లి లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో "బాచుపల్లి 2 బిహెచ్కె ఫ్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అండ్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషను ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన



కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కుల, మత, వర్గ, వర్ణాలకు అతీతంగా ప్రతి ఒక్క నిరుపేద కుటుంబ సొంతింటి కలను నెరవేర్చిన మహాత్ముడు, పెద్దలు కేసీఆర్ అని అన్నారు. ప్రైవేట్ డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఏ మాత్రం తీసిపోకుండా అన్ని సదుపాయాలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందజేసి దేశంలోనే మరెక్కడా లేనివిధంగా విశాలవంతమైన డబుల్ బెడ్ రూమ్ సముదాయాలను ఇచ్చిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నెలకొని ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, రానున్న రోజుల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలోని వారంతా ఐకమత్యంగా ఉండి ఆదర్శవంతంగా ఉండాలని సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేయడంతో పాటు అక్కడే నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రధాన చేశారు.

# జిల్లాలో సరిపోను యూరియా నిల్వలు ఉన్నాయని రైతులెవరు అధైర్యపడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.



**అక్షరకలం :సూర్యాపేట**

సూర్యాపేట మండలం పిల్లలమర్రి పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల గోదామును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్, ఈ పాస్ మిషన్ లను పరిశీలించారు. ఇప్పటివరకు పిల్లలమర్రి పిఎసిఎస్ ద్వారా 290.43 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకి పంపిణి చేశామని ప్రస్తుతం 11.90 మెట్రిక్ టన్నుల (266 బస్తాలు ) యూరియా నిల్వలు ఉన్నాయని ఇంకో 100 మెట్రిక్ టన్నుల యూరియా అయితే ఈ యాసంగి సీజన్ కు సరిపోతుందని శుక్రవారం సాయంత్రం నాటికి మరో రెండు లారీల యూరియా లోడ్లు వస్తుందని ఏ డి ఏ కలెక్టర్ కు వివరించగా ఎంత యూరియా అవసరం ఉంటే అంత సరఫరా చేస్తామని ఈ సందర్బంగా కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ అక్కడే ఉన్న రైతులతో మాట్లాడుతూ ఎరువులు మంచిగా సరఫరా చేస్తున్నారా? ఒక ఎకరం వరి పంట ద్వారా ఎంత ఖర్చవుతుంది, ఎంత దిగుబడి వస్తుందని అడగగా 25 వేల వరకు ఖర్చు అవుతుందని, 33 వేలు మిగులుతాయని తెలిపారు. సాంప్రదాయ పంటలైన వరి నుండి అధిక లాభాలు వచ్చే పామాయిల్,కూరగాయల సాగు వైపు రైతులు దృష్టి పెట్టాలని ఈ సందర్బంగా సూచించారు. కలెక్టర్ వెంట డిసిఓ ప్రవీణ్ కుమార్, తహసిల్దార్ కృష్ణయ్య, ఏ డి ఏ జ్ఞానేశ్వరి దేవి, ఏ ఏవో కృష్ణ సందీప్,ఏ ఈ ఓ స్వాతి, పి ఏ సి ఎస్ కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు తరచుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, అనీమియా తగ్గించేందుకు అవసరమైన అన్ని ఆరోగ్య సేవలు, అవసరమైన పోషక పదార్థాలు అందించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు.

**అక్షర కలం సూర్యాపేట**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని వి సి హాల్ లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ పెండెం వెంకటరమణ తమ శాఖ ద్వారా అమలులో ఉన్న వివిధ సంక్షమ పథకాల అమలు తీరును వివరించారు. గత నెలతో పోల్చినప్పుడు పథకాల అమలులో గణనీయమైన పురోగతి సాధించినట్లు తెలిపారు. ముఖ్యంగా మాతాఉశిశు సంరక్షణ సేవల పరిధిలో గర్భిణీల నమోదు, గర్భిణీలకు నిర్వహించిన వైద్య పరీక్షలు, సురక్షత కాన్పుల నిర్వహణ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు చేయించుకునే సంఖ్య పెరిగిందని పేర్కొన్నారు.గర్భిణీ స్త్రీలకు నియోజకవర్గం వారీగా స్కాన్నింగ్ చేయుటకు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు.జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కోటి రత్నం పసిపిల్లల టీకాల కార్యక్రమంలో 101 శాతం లక్ష్యం సాధించామని, ప్రత్యేక వాక్సినేషన్ డ్రైవులు నిర్వహించినట్లు తెలిపారు. అదనంగా, తొలి దశలో పిల్లల జీరో డోసుల టార్గెట్లో వెనుకబడిన సమయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ప్రైవేట్ ఆసుపత్రిని సందర్శించి, అక్కడ జన్మించిన పిల్లల టీకా వివరాలను ప్రతి ప్రైవేట్ యాజమాన్యం తప్పనిసరిగా బి ఎం ఎస్ పోర్టల్లో నమోదు చేయాలని సూచించినట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా, ప్రతి మెడికల్ ఆఫీసర్తో సమన్వయం చేసుకొని, క్లస్టర్ పద్ధతిలో ప్రతిరోజూ ఎం పి హెచ్ ఎ (ఏ ఫ్ )లను రివ్యూ చేసి, పెండింగ్లో ఉన్న టీకాల వివరాలను హెచ్ఎంఎస్ పోర్టల్లో నమోదు చేయించడం జరిగిందని పేర్కొన్నారు.మరింతగా, వెనుకబడిన 10 మరియు 16 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నిర్వహించిన టీడీ క్యాంపెయిన్ ఉ ఫేజ్ఉ×××లో అర్హులైన అందరికీ టీకాలు వేయడం ద్వారా నిర్దేశించిన టార్గెట్లను అధిగమించడం జరుగుతుందని ఆమె తెలిపారు.అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో జన్మించిన పిల్లలకు జీరో డోస్ నుంచి టీకాలు అందించడం వలన 100 శాతం టీకాకరణ సాధ్యమైందని పేర్కొని, ఈ విషయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ అభినందించారు.ఎన్సీడీ (చీజణ) కేసుల గుర్తింపు, ఫాలోఅప్ చికిత్సలు నిర్దిష్ట ప్రమాణాల ప్రకారం 100 శాతం నిర్వహించబడుతున్నాయని డాక్టర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ జి. చంద్రశేఖర్ తెలిపారు. అలాగే టిబి (ఙదీ) కేసుల గుర్తింపు, చికిత్స మరియు ఫాలోఅప్ కూడా పూర్తి స్థాయిలో అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో కొత్తగా 17 టిబి కేసులు గుర్తించబడినట్లు డాక్టర్ ప్రసిధ్ వివరించారు. మన సూర్యాపేట జిల్లాలో కొత్త టిబి కేసులు వ్యాప్తి చెందకుండా కట్టడి చేయాలని, అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని




అధికారులకుకలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ పెండెం వెంకటరమణ, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షమ శాఖ అధికారి నరసింహారావు, , డాక్టర్ కోటి రత్నం, డాక్టర్ జి. చంద్రశేఖర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ, కోదాడ, డాక్టర్ నాజియ తబస్సుం, వి. సంజీవరెడ్డి, డిప్యూటీ డెమో ఉమామహేశ్వరి, డిపిఎం మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్షర కలం నూతన సంవత్సరం - 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

## - ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పత్రికలు పనిచేయాలి: తహశీల్దార్ సతీష్ కుమార్



**మందమర్రి/ చెన్నూరు జనవరి 08 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రి తహశీల్దార్ కార్యాలయంలో అక్షర కలం తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను మందమర్రి తహశీల్దార్ సతీష్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పత్రికల పాత్ర కీలకమైనదని, సమాజంలో జరుగుతున్న వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికలు కీలక పాత్ర పోషించాలన్నారు. పత్రికలు సమాజానికి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పత్రికల పాత్ర చాలా కీలకమని, పత్రికలు నిస్వార్థంగా నిబద్ధతతో వార్త, కథనాలు రాయాలని, నిజాన్ని నిర్భయంగా వార్తలు రాస్తు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలవాలని, అక్షర కలం పత్రిక పేరు ప్రఖ్యాతలు ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అక్షర కలం జిల్లా ప్రతినిధి మహమ్మద్ హుస్సేన్, చెన్నూరు నియోజకవర్గ పాత్రికేయులు డి. ప్రభాకర్, మంచిర్యాల నియోజకవర్గ పాత్రికేయులు ఎ. రవీందర్, జాతీయ బీసీ సంక్షమ సంఘం మందమర్రి పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్, ఉపాధ్యక్షుడు ఏదులపురం రాజు లు పాల్గొన్నారు.

# మరికల్ మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడి రేసులో గాదం పుల్లయ్య...!!!?

**(అక్షర కలం, నారాయణపేట, జిల్లా జనవరి 08),**



నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని రాకొండా గ్రామంలో ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన భారీ మెజార్టీతో గెలుపొందిన గాదం పుల్లయ్య మరికల్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక కోసం రంగం సిద్ధం చేస్తున్నట్లు వివిధ గ్రామాలలో పలువురు గ్రామాల సర్పంచులు,చర్చించుకుంటున్నారు. మరికల్ మండలంలో గాదం పుల్లయ్య అందరితో కలిసి మెలిసి మంచిగుంటారని వివిధ గ్రామాల సర్పంచులు చర్చించుకుంటున్నారు. బీసీ కులానికి చెందిన రాకొండ గ్రామ సర్పంచ్ గాదం పుల్లయ్య రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి తో మంచి గుర్తింపు ఉందని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులతో పాటు పలువురు తొ కలిసుటరుంటారని . వచ్చే నెలల్లోపు మరికల్ సర్పంచ్ల సంఘం ఎన్నికలు నిర్వహించనున్నట్లు మండలంలో వివిధ గ్రామాల సర్పంచులు చర్చించుకుంటున్నారు. మరికల్ మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా రాకొండా గ్రామానికి చెందిన సర్పంచ్ గాదం పుల్లయ్యని ఎన్నిక చేసే అవకాశం మెండుగా అవకాశం ఉన్నట్లు మరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు నాయకులు చర్చించుక ంటున్నారు.

# మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొనాలి:

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,08)**




నారాయణపేట జిల్లా అసిస్టెంట్ కలెక్టర్( అండర్ ట్రైనింగ్) మరియు నర్వ మండలం ఎంపీడీవో ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 12 న ఉదయం 10 గంటలకు నర్వ ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.10,000 నగదు, రెండవ బహుమతిగా రూ. 5,000, మూడవ బహుమతిగా రూ.2,000 నగదు అందజేయనున్నారు. నర్వ మండలానికి చెందిన యువతులు, మహిళలు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొనాలని ఎంపీడీవో కార్యాలయ అధికారులు కోరారు.

# 35 ఏళ్లుగా పరిష్కారం కాని విద్యుత్ సమస్య

## లింగారెడ్డిపల్లి ఎస్సీ కాలనీ వాసుల ఆందోళన

**అక్షర కలం సిద్దిపేట జనవరి 08:**

సిద్దిపేట జిల్లా లింగారెడ్డిపల్లి గ్రామం, ఒకటో వార్డులోని ఎస్సీ కాలనీలో గత 35 సంవత్సరాలుగా తీవ్రమైన విద్యుత్ సమస్య కొనసాగుతుండటంతో కాలనీ వాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై గతంలో విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, చైర్మన్లను పలుమార్లు కలిసినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని వారు వాపోతున్నారు. వర్షాకాలం ప్రారంభమయ్యే సరికి కాలనీ మీదుగా వెళ్లే 11 కేవీ విద్యుత్ లైన్ల నుంచి ఆర్థింగ్ ఏర్పడి ప్రమాదకర పరిస్థితులు నెలకొంటున్నాయని తెలిపారు. దీంతో ఎప్పుడైనా ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉండటంతో కాలనీవాసులు భయాందోళనల మధ్య జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను కూడా నిర్మించుకోలేని పరిస్థితి నెలకొందని, విద్యుత్ వైర్ల కారణంగా కొత్తగా ఇల్లు కట్టుకోవడానికి ప్రజలు భయపడుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ మీదుగా వెళ్లే ప్రమాదకర విద్యుత్ లైన్లను తక్షణమే తొలగించి, భద్రమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్సీ కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. సమస్య పరిష్కారంలో జాప్యం జరిగితే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.



# జాతీయస్థాయి క్రీడల్లో యువకులు రాణించాలి

- పల్లెగడ్డ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు....
- గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధానం....
- మొదటి బహుమతి రూ, 80000....
- రెండో బహుమతి రూ, 40000.....

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,08)**



మరికల్: జాతీయస్థాయి క్రీడల్లో, క్రీడాకారులు ప్రతిభ కనబరచాలని నారాయణపేట జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పల్లెగడ్డ గ్రామం వద్ద నిర్వహించిన పల్లెగడ్డ ప్రీమియర్ లిగ్ క్రికెట్ పోటీలను సూర్యచంద్ర ఫౌండేషన్ చైర్మన్ ఎస్. సూర్య మోహన్ రెడ్డి, మరికల్ ప్రతిభ పాఠశాల చైర్మన్ హనుమంత్ రెడ్డి ల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. దాదాపు 8 టీములు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు శాలువాలతో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఫైనల్ కు లక్ష్మణ్ లెవెన్ టీం,నారి టీంలు తలబడ్డాయి..... ఈ పోటీలో లక్ష్మణ్ లేవన్ టీం మొదటి బహుమతి విజయం సాధించింది. రెండవ బహుమతి లారీ టీం, ఇట్టి బహుమతులను నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, హనుమంత్ రెడ్డి ల ఆధ్వర్యంలో క్రికెట్ టీం విజయం సాధించిన లక్ష్మణ్ టీం కు నగదు రూ,80000 , పంపిణీ చేయడం జరిగింది. రెండో టీం కు నగదు రూ,40 వేల రూపాయలు బహుమతులను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రికెట్ పోటీలలో రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరచాలన్నారు.ఈ కార్యక్రమంలో, మరికల్ ఎస్సై రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరన్న, టౌన్ అధ్యక్షులు హరీష్ కుమార్, మరికల్ గ్రామ సర్పంచ్ గుప చెన్నయ్య, ఉప సర్పంచ్, కాజా, నాయకులు గోవర్ధన్, రామకృష్ణ ,పి .రఘు, ఎల్. రాములు, కె.ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, టైసన్ రఘు, నాగరాజు, బొంత మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చూస్తే కోడి పిల్లలే అనిపిస్తాయౌ దగ్గరగా చూస్తే అరుదైన ఫ్యాన్‌టెయిల్ పావురాలు

**అక్షర కలం సిద్దిపేట జనవరి 08:**



విచిత్రంగా చూసినప్పుడు రెండు తెల్లని కోడి పిల్లలుగా అనిపించినా, అవి నిజానికి అరుదైన ఫ్యాన్‌టెయిల్ జాతికి చెందిన పావురాలుగా తేలాయి. నెమలి పింఛన్లను తలపించే విధంగా పూర్తిగా విప్పిన ఫ్యాన్ ఆకారపు తోక, తెలుపు రంగులో మెరిసే శరీరం, తోకకు దగ్గరగా తల వెనుకకు వంచే ప్రత్యేక బంగిమ వీటి ప్రధాన ఆకర్షణ.ఈ పావురాలు అడవుల్లో సహజంగా కనిపించే జాతి కాదని, కృత్రిమ ఎంపిక ద్వారా అభివృద్ధి చేసిన గృహపాలిత పావురాల జాతి అని డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ జువాలజీ అయోధ్య రెడ్డి తెలిపారు. సాధారణ పావురాలతో పోలిస్తే ఇవి ఎగరడంలో కొంత బలహీనంగా ఉంటాయని, ప్రధానంగా ప్రదర్శనలు, అలంకరణలు, శుభకార్యాల కోసం పెంచుతారని వివరించారు. సిద్దిపేట పట్టణంలోని చాపల మార్కెట్ సమీపంలో ఆయుర్వేద వైద్యుడు చంద్రశేఖర్ ఈ ఫ్యాన్‌టెయిల్ పావురాలను ప్రేమతో పెంచుతూ, చూసేవారిని ఆకట్టుకుంటున్నారు. పక్షులు, పర్యావరణం, మూగ జీవాలంటే ప్రొఫెసర్ అయోధ్య రెడ్డికి ప్రత్యేక అభిమానం ఉండడంతో, ఇలాంటి అరుదైన పక్షుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్‌జీ..3 జీఎం



**పెద్దపల్లి ప్రతినిధి జిల్లా,జనవరి 08 అక్షర కలం**

రామగుండంఉ3 ఏరియా నూతన జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. మధుసూదన్ గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ రామగుండంఉ3 ఏరియాలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, రవాణా వ్యవస్థపై కలెక్టర్‌కు వివరించారు. అలాగే ఏరియాలోని వివిధ గనుల విస్తరణ కార్యక్రమాల నేపథ్యంలో అవసరమయ్యే భూసేకరణ అంశాల్లో జిల్లా యంత్రాంగం నుంచి సహకారం అందించాలని కలెక్టర్‌ను కోరారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి జిల్లా పరిపాలన సహకారం ఎంతో కీలకమని ఈ సందర్భంగా జీఎం మధుసూదన్ పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎస్‌డీసీ బాణోత్ రాములు గారిని కూడా మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్స్ మేనేజర్ కె. ఐలయ్య, జూనియర్ ఎస్టేట్స్ అధికారి మణిదీప్ రెడ్డి పాల్గొన్నారు.

# గోడ పత్రికను ఆవిష్కరించిన ఎస్టీఓ

**అక్షర కలం/ సత్తుపల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం గోడ పత్రికను గురువారం సత్తుపల్లి సబ్ ట్రెజరీ అధికారి సునీల్ ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన సంఘ



నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులఅబశ్రీశ్రీకు అవసరమైన సమాచారాన్ని పాకెట్ సైజ్ డైరీలో పొందు పరచడం పట్ల అభినందనలు తెలిపారు. తమ కార్యాలయం నుండి అవసరమైన సేవలను నిరంతరం విశ్రాంత ఉద్యోగులకుఅబశ్రీశ్రీఅందచేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు కేశవరెడ్డి, ప్రకాశరావు, రామిశెట్టి సుబ్బారావు, అద్దంకి వెంకటరత్నం,సాంబశివరెడ్డి, గుండా కృష్ణయ్య,కన్నెకంటి శ్రీనివాసరావు, బద్రుద్దీన్,డి.కృష్ణయ్య,మధుసూదన రాజు, ఎస్టీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందు మునిసిపల్ ఎస్టి మహిళకు రిజర్వేషన్ కానుందా!?

## మునిసిపల్ చైర్పర్సన్ కాంగ్రెస్ అభ్యర్థిని గా ఎదలపల్లి అనసూయకు అవకాశం లభించేనా?

**అక్షర కలం / ఇల్లెందు.**



అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన ఇల్లెందు మున్సిపల్ గ అవతరించాక జరిగిన మున్సిపల్ ఎన్నికలలో బిసి రిజర్వేషన్తో సిపిఎం పార్టీ అభ్యర్థిగా వై వినయ్ కుమార్ ప్రత్యక్ష ఎన్నికలలో గెలిచారు. అనంతరం బీసీ రిజర్వేషన్ తో కీర్తిశేషులు చొప్పరి రాజమల్లు చైర్పర్సన్ గా ఎన్నికయ్యారు. తదనంతరం తెలుగుదేశం పార్టీ తరపున ఎస్టి మహిళా రిజర్వేషన్ తో మున్సిపల్ చైర్ పర్సన్ గా యదలపల్లి అనసూయ గెలిచారు. తర్వాత ఎస్సీ గా రిజర్వేషన్ అవకాశం రావడంతో మొల బాబు కాంగ్రెస్ అభ్యర్థిగా మున్సిపల్ చైర్ పర్సన్ గా గెలిచారు. ఆ తర్వాత బీసీ మహిళా రిజిస్ట్రేషన్ రావడంతో కాంగ్రెస్ అభ్యర్థిని గా మడత రమా వెంకట్ గౌడ్ ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ అయ్యారు. అనంతరం ఇల్లందు మునిసిపల్ ఓసి మేల్ కు రిజర్వేషన్ రావడంతో బిఆర్ఎస్ అభ్యర్థిగా దమ్మలపాటి అనసూయ కే కాంగ్రెస్ అభ్యర్థినిగా అవకాశం రాగలదని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజలు భావిస్తున్నారు. గతంలో ఐదు సంవత్సరాలు ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ గా పని చేసిన ఎదలపల్లి అనసూయకు పాలనాపరంగా ఎటువంటి అవినీతి మచ్చా రాలేదని, ప్రజల నుండి ఏ సమస్య తన వద్దకు వచ్చినా సమస్య పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చేదని ప్రజలు కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు భావిస్తున్నారు. ముఖ్యంగా పని మీద ఎవరైనా తన వద్దకు వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ పని జరుగుతే జరుగుద్దని జరగకపోతే జరగదని నచ్చజెప్పి పంపించేదని పేర్కొంటున్నారు. ఆరోజు తన హయాంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోనూ, కాంగ్రెస్,సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ నుండి గెలిచిన వార్డు కౌన్సిలర్లతో ఎటువంటి వివాదం లేకుండా పట్టణ అభివృద్ధికి కృషి చేశారని చెప్పవచ్చు. సౌమ్యురాలు, మంచి మనిషి ప్రజల పక్షపాతి అయిన యదలపల్లి అనసూయ కు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆశీస్సులు మెండుగా ఉన్న పరిస్థితి కూడా ఆమెకు కలిసి వచ్చే అవకాశం ఉంది. ఏది ఏమైనా అధికార పార్టీ గా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని కాంగ్రెస్ పట్టణ కార్యకర్తలు ప్రజలు భావిస్తున్నారు. ప్రజల మనిషిగా, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇల్లందు నియోజకవర్గంలో ఉన్న మండలాల అభివృద్ధికి ఇల్లందు పట్టణ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న కోరం కనకయ్య కృషివలుడుగా పేరు తెచ్చుకున్నారు. ఎవరు తనకు తారాసపడ్డ ఎదురు వచ్చినా పలకరించే స్వభావం కల కోరం కనకయ్య ను 57 వేల పైచిలుకు మెజార్టీతో అసెంబ్లీకి ఇల్లందు నుండి పంపించడంతో ప్రజలకు ఆయన మీద ఉన్న అభిమానాన్ని తెలుపుతుందనడం లో సందేహం లేదని చెప్పవచ్చు. ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ బరిలో ఎంతమంది ఆశావాహులు ఉన్నప్పటికీ మహిళా ఎస్టీ రిజర్వేషన్ వస్తే కాంగ్రెస్ అభ్యర్థినిగా ఎదలపల్లి అనసూయ కే అవకాశం ఇవ్వడం సమచితంగా ఉంటుందని విపక్ష నాయకులు పట్టణ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు భావిస్తున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ రిజర్వేషన్ ఏ కేటగిరికి లభిస్తుందోవేచి చూడాల్సిందే మరి.

# జనవరి 18 ఖమ్మంలో జరిగే సిపిఐ 100 వసంతాల సభను జయప్రదం చేయండి

## సత్తుపల్లిలో మోటార్ సైకిల్ ర్యాలీ.

**అక్షర కలం/ సత్తుపల్లి**

సిపిఐ 100 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ఈనెల 18 వ తారీఖున జరుగుతున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో సత్తుపల్లిలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. సత్తుపల్లిలోని వెంగళరావునగర్ లో ప్రారంభమైన ర్యాలీ ఎమ్మార్వో ఆఫీస్ గవర్నమెంట్ హాస్పిటల్ బస్టాండ్ సెంటర్ నుండి కల్పతరు హోటల్ మీదుగా పాత బస్టాండ్ కాకర్లపల్లి రోడ్డు సిద్దారం రోడ్డు నుండి కృష్ణ టాకీస్ వరకు కొనసాగి అక్కడనుండి సిద్దారం రోడ్డు వెంకటేశ్వర్ టాకీస్ రోడ్డు బాలాజీటాకీస్ రోడ్డు మీదుగా వేంసూర్ రోడ్డు నుండి అంబేద్కర్ విగ్రహం దగ్గర ర్యాలీ ముగించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ జయప్రదం చేయడం కోసం పెద్ద ఎత్తునప్రజలనుసమీకరించినందుకు సిపిఐ ప్రజా సంఘాల శ్రేణులువిస్తృతంగా పనిచేస్తున్నాయని త్యాగాల పోరాటాల చరిత్ర గలిగిన కమ్యూనిస్టు పార్టీ చరిత్రను నేటి తరానికి తెలియజేసేందుకు



ఈ బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ నాయకత్వం అంతా హాజరవడంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్టు దండు తెలిపారు. అదే విధంగా 45 దేశాల ప్రతినిధులు సౌహార్ ద ఉపన్యాసం చేస్తారని వారితోపాటు వివిధ రంగాల ప్రముఖులు 5 లక్షల మందితో ఈ బహిరంగ సభ జరుగుతుందని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ ర్యాలీలో సిపిఐ టౌన్ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ సింగరేణి కాలరీస్ వర్కర్ సీనియర్ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు దారా భీమయ్య, సుధాకర్, కాగితం వెంకటేశ్వర్లు, బద్రు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, టౌన్ కమిటీ సభ్యులు రామారావు, రాజశేఖర్ ఫుట్పాత్ వ్యాపారుల సంఘం నాయకులు కృష్ణ, శ్రీను ,కృష్ణ ,ఆటో యూనియన్ అధ్యక్షులు చెరుకు కేశవరావు పెద్ద సంఖ్యలో ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

# సర్పంచ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ఆత్మీయ మిత్రులు

సంగారెడ్డి ప్రతినిధి అక్షర కలం..



కొండాపూర్ మండలంలోని మల్లేపల్లి గ్రామ సర్పంచ్ భావన బల్వంత్ రెడ్డిల పెళ్లిరోజు పురస్కరించుకొని గ్రామస్తులు, ఆత్మీయ మిత్రులు వేడుకను అంగరంగ వైభవంగా జరిపారు. మంచికి మారుపేరుగా నిలిచి అంచలంచెలుగా ఎదుగుతూ సర్పంచ్ స్థాయికి ఎదిగిన భావన బల్వంత్ రెడ్డి ల శ్రమను మిత్రులు కొనియాడారు. సర్పంచ్ భావన బలవంత్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో మల్లేపల్లి గ్రామాన్ని ఉన్నత స్థాయిలో నిలబెడతామని ఆదర్శ గ్రామంగా మంచి పేరు తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు ఆత్మీయ మిత్రులు బంధువులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 08:

పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రం లో జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య తో కలిసి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి వార్షిక పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2026 మార్చ్ నెలలో పదవ తరగతి వార్షిక పరీక్షకు సిద్ధమవుతున్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించి, 100 శాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ ఫలితాల సాధన దిశగా ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షంచాలని, 100 శాతం ఫలితాల సాధనకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, విద్యార్థులలో పురోగతికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆధునిక యాంత్రికరణ ద్వారా అన్ని రంగాలలో పని సులభతరం అవుతుందని, ఈ క్రమంలో విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించి అన్ని రంగాలలో రాణించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రతి సబ్జెక్టు పై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో పట్టు సాధించేలా చదవడం, మాట్లాడటం, రాయడం తప్పనిసరిగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్ణీత గడువులో సిలబస్ పూర్తి చేయాలని, విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 96.4 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో పూర్తి స్థాయిలో సాధించేలా అంకితభావంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని హెూటల్ కుందన లో మంచిర్యాల, నిర్మల్ జిల్లాలకు చెందిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాలల బాలికల సంక్షమ వసతి గృహాల వార్డెన్ లకు నిర్వహించిన 2వ రోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారితో కలిసి హాజరయ్యారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికి భద్రత, భరోసా అందించాలని తెలిపారు. ప్రభుత్వం విద్య అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ క్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికల విద్యకు ప్రాముఖ్యత అందిస్తుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలలో అమలు చేయాలని తెలిపారు. జిల్లా విద్యాధికారి, ప్రత్యేక అధికారులు బాలికా విద్యపై ప్రదర్శించిన నాటికను అందరు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఏసిజిఈ మల్లేశం, సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు భరత్, సత్యనారాయణమూర్తి, నిర్మల్ జిల్లా సమన్వయకర్త నవీన జ్యోతి, సహాయ సమన్వయకర్త రమాదేవి, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, ట్రైనర్ జ్యోతి పాల్గొన్నారు.

# కటారి మోహన్ రావు సతీమణి వర్ధంతి

అక్షరకలం: హైదరాబాద్

కటారి మోహన్ రావు సతీమణి వర్ధంతి కార్యక్రమంలో నాగోల్ హైదరాబాదు తన ఇంటి దగ్గర జరిగిన కార్యక్రమానికి ఆల్ ఇండియన్ మ్యారేజ్ బ్యూరోస్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నల్గొండ జిల్లా కార్యవర్గము హాజరై సమస్త సీనియర్ ఆఫీస్ ఇన్చార్జి ఆల్ ఇండియన్ సొసైటీ కార్యదర్శి కటారి మోహన్రావు కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగినది. ఈ కార్యక్రమంలో కోట్ల సునీత దేవి నల్గొండ జిల్లా అధ్యక్షురాలు కట్టా సుధాకర్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగిరెడ్డి పద్మా రాంరెడ్డి లక్ష్మ శ్రీనివాస్ నాయక్ మిర్యాలగూడ సుగుణయ్య, గుండెబోయిన రాములు యాదవ్, కారం పార్వతమ్మ, ఉప్పల్ ప్రభాకర్,దాసరి కృష్ణ, కొమ్ము అమృత, కందుల విజయ్ కుమార్, సంస్థ ఫౌండర్ రమేష్ నేత తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సీఎం కప్ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొనాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్. సీఎం కప్ క్రీడాజ్యోతి (టార్చ్) ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్.

అక్షరకలం :నిర్మల్






విద్యార్థులంతా సీఎం కప్ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం పట్టణంలోని శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా) నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు సీఎం కప్ భారీ క్రీడాజ్యోతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లాకు చెందిన పలు పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాను చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ జీవితంలో చదువుతో పాటు క్రీడలకు సమప్రధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు, రూరల్ టు గ్లోబల్ అనే నినాదంతో సీఎం కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గెలవడమే ముఖ్యం కాదని, క్రీడల్లో పాల్గొనడమే అత్యంత ముఖ్యమని వివరించారు. ఈ పోటీలలో జిల్లా విద్యార్థులు అధిక సంఖ్యలో తమ పేర్లను నమోదు చేసుకొని, పోటీలలో పాల్గొనాలని సూచించారు. రెండవ ఎడిషన్ సీఎం కప్ పోటీలను, ఈనెల 17వ తేదీ నుంచి 22వ తేదీ వరకు గ్రామీణ స్థాయి, 28 నుంచి 31 తేదీలలో మండల స్థాయి, ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నియోజకవర్గాల స్థాయి, 10 వ తేది నుంచి 14 వ తేదీలలో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడంతోపాటు, రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 19వ తేదీ నుంచి 26వ తేదీల మధ్యలో నిర్వహించబడతాయని అన్నారు. 44 క్రీడాంశాలలో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం చదువుతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తుందని వివరించారు. గత సీఎం కప్ పోటీలలో జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మెరుగైన ప్రదర్శన కనబరిచి ఎన్నో పతకాలను సాధించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. క్రీడలను జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఎదుగుదలతో పాటు, వ్యక్తిత్వ వికాసం అలవరుతుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను క్రీడల్లో ఎదిగేలా ప్రోత్సహించాలని సూచించారు. సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కూడా క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని ఆటలు ఆడేందుకు వీలుగా మరమ్మత్తులు చేయడంతో పాటు, సుందరీకరణ, అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. అవసరమైన నిధులతో స్టేడియం ప్రధాన గేటును ఏర్పాటు చేయడంతో పాటు, మరిన్ని మౌలిక వసతులను కల్పిస్తామని తెలిపారు. రాజస్థాన్ లో జరిగిన ఖేలో ఇండియా పోటీలలో యోగ పోటీలలో కాంస్య పథకాన్ని సాధించిన దిలీప్ ను ఈ సందర్భంగా కలెక్టర్ శాలువాతో సన్మానించి, పతకం, జ్ఞాపికలను బహుకరించారు. శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో భాగంగా, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులంతా చిన్ననాటి నుంచి చదువుతోపాటు క్రీడలకు కూడా సమానమైన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సీఎం కప్ పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. క్రీడలను జీవితంలో తమ కెరీర్ గా ఎంచుకోవచ్చు అని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా పేరు సంపాదించిన పలువురు భారతదేశ క్రీడాకారుల విజయాలను ఉదహరించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఉద్యోగాల ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని గుర్తు చేశారు. అనంతరం స్టేడియంలో సిద్ధం చేసిన పిల్లల ఉద్యానవనాన్ని, అందులో ఏర్పాటుచేసిన పిల్లల ఆట వస్తువులను పరిశీలించారు. పిల్లలకోసం అందుబాటులోకి తెచ్చిన పార్కు బాగుందని కితాబిచ్చారు. మరింత పచ్చదనం పెట్టడంతో పాటు, మరిన్ని అటవస్తులు ఏర్పాటు చేయాలన్నారు. స్టేడియం పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీఈఓ భోజన్న, సిపిఓ జీవరత్నం, మైనార్టీ సంక్షమ అధికారి మోహన్ సింగ్, ఎల్డీఎం రామ్ గోపాల్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# "సిపిఐ" త్యాగాల చరితకు వందేళ్లు

-ఖమ్మంలో ముగింపు ఉత్సవాలు
-ట్రంపుకు భయపడుతున్న మోడీ
-చర్చల ద్వారా జల వివాద పరిష్కారం
-పోలవరం నిర్వాసితుల కోసం పోరాటం
-సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ

ఖమ్మం :

సిపిఐ త్యాగాల చరితకు వందేళ్లు నిండాయని, ఆవిర్భాల నుంచి నిర్బంధాలను ఎదుర్కొంటూ ప్రజల పక్షన నిలిచిన ఏకైక పార్టీ సిపిఐ -మాత్రమేనని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ శాసన సభ్యులు కె. రామకృష్ణ తెలిపారు. భూమి భుక్తి ప్రజల కోసం పోరాడిందని తెలంగాణ సాయుధ పోరాటంలో 4,500 మంది కార్యకర్తలు రక్తతర్పణం చేశారని ఆయన తెలిపారు. పోరాటాల పురిటిగడ్డ ఖమ్మంలో సిపిఐ శత వసంతాల ముగింపు వేడుకలు నాలుగు రోజుల పాటు జరగనున్నాయని జనవరి 18న గొప్ప బహిరంగ సభ జరుగుతుందని 19న సిపిఐ జాతీయ కార్యవర్గం, 20న జాతీయ స్థాయి సెమినార్ =జరుగుతుందని రామకృష్ణ తెలిపారు. గురువారం ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో ప్రస్తుత పరిస్థితులు వామపక్షం ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై జనవరి 20న జరిగే సెమినార్లో ప్రధాన వామపక్షల - కార్యదర్శులు ఎంఏ బేబీ, దీపాంకర్ భట్టాచార్య, మనోజ్ భట్టాచార్య సహా ప్రధాన వామపక్షల నేతలు పాల్గొంటారన్నారు. ట్రంప్ బెదిరింపులకు మోడీ భయపడుతున్నాడని ఆయన ఏమి చెప్పినా సరే ఆనడం తప్ప సమాధానం చెప్పలేని స్థితిలో మోడీ ఉండడంతో భారతదేశ విలువలు ప్రపంచ వ్యాప్తంగా - పడిపోతున్నాయని రామకృష్ణ తెలిపారు. అలీన దేశంగా కీర్తిగడించిన భారత్ మోడీ నాయకత్వంలో ట్రంప్కు తలవంచే పరిస్థితి వచ్చిందని ఆయన -ఆరోపించారు. వెనిజులా అధ్యక్షుడు మధురో ఆయన భార్యను బంధిస్తే కనీసం నోరు విప్పలేని స్థితిలో దేశ ప్రధాని ఉన్నారని భవిష్యత్తులో ట్రంప్తో భారతదేశం సైతం ఇబ్బందులు పడక తప్పని పరిస్థితి వస్తుందని రామకృష్ణ హెచ్చరించారు. చర్చల ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవచ్చునని రెండు ప్రభుత్వాలు కూర్చుని చర్చించుకుంటే సమస్య పరిష్కారం అవుతుందని ఆయన తెలిపారు. వివాదాలకు పోవడం వల్ల రెండు రాష్ట్రాలు నష్టపోతాయని ఇప్పటికే సముద్రంలో రెండువేల టిఎంసిలు కలుస్తున్నాయని బేషజాలకు పోకుండా పరస్పర ప్రయోజనాలే లక్ష్యంగా జల వివాదాలను పరిష్కరించుకోవాలని రెండు ప్రభుత్వాలు ఇందుకు పూనుకోవాలని రామకృష్ణ సూచించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తుందన్నారు. 2027 -నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తానని చెబుతున్న చంద్రబాబు నిర్వాసితులకు పరిహారం ఎందుకు చెల్లించడం లేదని ఆయన ప్రశ్నించారు. 72 శాతం ప్రాజెక్టు పూర్తయిందని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాని కానీ పరిహారం చెల్లింపు మాత్రం 21 శాతం మాత్రమే జరిగిందని ఇలా ఎందుకు జరుగుతుందని రామకృష్ణ ప్రశ్నించారు. పోలవరం నిర్వాసితుల పట్ల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు. పోలవరం ముంపు మండలాల్లో పర్యటించి త్వరలో పోరాట కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## కార్పొరేట్ల కోసమే కగార్ :

కార్పొరేట్ శక్తులకు ఖనిజ సంపదను కట్టబెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారన్ను తీసుకు వచ్చిందని రామకృష్ణ ఆరోపించారు. బూటకపు ఎన్ కౌంటర్ల పేరుతో మావోయిస్టులను కాల్చి చంపుతున్నారని ఈ క్రమంలోనే హిడ్మాను కూడా ఆంధ్రప్రదేశ్లో కాల్చి చంపారని ఆయన తెలిపారు. కేంద్ర హెూంశాఖ మంత్రి "అమిత్ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని మావోయిస్టుల కారణంగా రక్షంచబడిన అటవీ సంపదను ఇప్పుడు కార్పొరేట్లకు కట్టబెడుతూ ప్రశ్నించే వారిని అర్బన్ నక్సలైట్ల పేరుతో నిర్బంధాలకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. బిజెపి నిర్బంధాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాడాల్సిన బాధ్యత వామపక్షలతో పాటు అన్ని ప్రజాతంత్ర శక్తులపై ఉందని రామకృష్ణ తెలిపారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, -సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ కె జానిమియా, బిజి క్లెమెంట్, పోటు కళావతి, రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# కృత్రిమ మేథకు కేరాఫ్ అడ్రస్ గా హైదరాబాద్

## ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు:



హైదరాబాద్ జనవరి 8, ( అక్షర కలం న్యూస్):

కృత్రిమ మేథ సాంకేతికలో దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా హైదరాబాద్ పరుగులు పెడుతోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. గురువారం నాడు ఆయన హైటెక్ సిటీలో ఎయిడెన్ ఏఐ ఇంజనీరింగ్ కేంద్రం విస్తరణ పనులను ప్రారంభించిన సందర్భంగా ప్రసంగించారు. రెండేళ్లలో తమ ప్రభుత్వం అభివృద్ధి చేసిన ఎకో సిస్టం వల్ల ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఇవ్వాళ తెలంగాణా వైపు చూస్తున్నాయని ఆయన తెలిపారు. ఎయిడెన్ ఏఐలో ప్రస్తుతం 500 మంది నిపుణులు పనిచేస్తుండగా వచ్చే రెండేళ్లలో మరో 500 మంది ప్రతిభావంతులకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. న్యూజెర్సీలోని ప్రిన్స్ టన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ కృత్రిమ మేథలో నూతన ఆవిష్కరణల ద్వారా ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. ఏఐని విస్తృత కార్యకలాపాలకు అభివృద్ధి చేసే సంస్థలను తమ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని శ్రీధర్ బాబు వివరించారు. కార్యక్రమంలో సంస్థ సిఇఒ కిరణ్ వెంట్రప్రగడ, సిఒఒ శ్రీని కమిడి, కవితా మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను బహుకరించే సాంప్రదాయం కొనసాగాలి;

మహేశ్వరం జి.జి.హెచ్ సూపరిండేంట్ బి.నాగేందర్:



హైదరాబాద్: జనవరి 8, ( అక్షర కలం న్యూస్):

పర్యావరణ పరిరక్షణ కోసం పరస్పరం మొక్కలను బహుకరించే సాంప్రదాయం కొనసాగాలని జి.జి.హెచ్ మహేశ్వరం సూపరిండేంట్ బి.నాగేందర్ గారి ఆధ్వర్యంలో వనస్థలీ పురం ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం గిఫ్ట్ ఎ ప్లాంట్ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా డా.నాగేందర్ మాట్లాడుతూ, భవిష్యత్ తరాల కోసం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం కేవలం అత్యధికంగా మొక్కల పెంపకం జరగాలని, అది "గిఫ్ట్ ఎ ప్లాంట్ " కార్యక్రంగా ఉండాలన్నారు. అనంతరం వనస్థలిపురం ఆర్ఎంఓ డాక్టర్ జయమాల మాట్లాడుతూ, సమాజ ప్రయోజనాల కోసం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అనస్థీయా విభాగం ఎచ్ఓడి డా. సాధన, అసోసియేట్, అసిస్టెంట్ సీనియర్ రేసిడేన్సీ వైద్యులు వివిధ రకాల మొక్కలను ఆసుపత్రి పచ్చదనం కోసం బహుకరించారు. ఈ కార్యక్రమంలో జి.ఎమ్ సి వైస్ ప్రిన్సిపాల్ డా. ఉమాశంకర్, డాక్టర్ సుజాత, డాక్టర్ దామోదర్, డాక్టర్ రాజ్ కుమార్ డాక్టర్ సంధ్య, డాక్టర్ భార్గవ్, డాక్టర్ జోహ్రా తో పాటు ఆసుపత్రికి సంబంధించిన పూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్య మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ గ్రూప్ 1, ఆఫీసర్స్ అసోషియేషన్ ప్రతినిధులు:



హైదరాబాద్: జనవరి 8, ( అక్షర కలం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర గ్రూప్ 1, ఆఫీసర్స్ అసోషియేషన్ ప్రతినిధుల బృందం మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేవుళ్ల ఫోటోను ముఖ్య మంత్రికి బహుకరించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సి కార్పొరేషన్ ఈడి జొన్నల పద్మావతి, చంద్ర శేఖర్ గౌడ్, హనుమంతు నాయక్, నూతన కంటి వేంకట్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీల హక్కులకై ఐక్యంగా పోరాడుదాం

– గోమాస ప్రకాష్ హమాలి సంఘం జిల్లా అధ్యక్షులు


మందమర్రి/ చెన్నూరు జనవరి 08 అక్షర కలం ప్రతినిధి:-



మందమర్రి మండలం ఆదిల్ పేట్ హమాలీ సంఘం జనరల్ బాడీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో జి. ప్రకాష్ హమాలి సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ఎన్ని మారిన హమాలీల బతుకులు మారడం లేదని, పని స్థలంలో అనేక ప్రమాదాలు జరిగి, హమాలీలకు ఇబ్బందులు జరిగిన ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, పి ఎఫ్, ఈ ఎస్ ఐ సౌకర్యాలు కల్పించాలని, ప్రమాద బీమా, కల్పించాలని, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, హమాలీల హక్కుల సాధనకై ఐక్యంగా పోరాటం చేయాలని కోరారు. సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు జీ. ప్రకాష్ అధ్యక్షులు గా ఎం. బీమా రావు, ఉపాధ్యక్షులుగా ఎస్. మనోహర్, ప్రధాన కార్యదర్శిగా కే. రవి, సహాయ కార్యదర్శిగా జీ. సతీష్ కుమార్, కోశాధికారిగా ఎన్. సత్యనారాయణ, కమిటీ సభ్యులుగా ఎస్. సుగుణాకర్, ఏ. రాజేందర్ లకు చోటు కల్పించారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ హైమావతి

అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి జనవరి 8 :



జిల్లాలోని కుకునూరు పల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి గురువారం సందర్శించి మండలంలోని ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలెక్టోరల్ మ్యాపింగ్ 100 శాతం పూర్తి చెయ్యాలని మండలంలోని అన్ని గ్రామాల్లో సూపర్ వైజర్ లు, బిఎల్ఓ లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అన్ని పనులను ఫీల్డ్ స్థాయిలో ఇంటింటి తనిఖీలు వేగవంతం చేయాలని తెలిపారు. రోజు చేసిన మ్యాపింగ్ వివరాలు కంప్యూటర్ లో అప్లోడ్ చేసే ప్రక్రియను పరిశీలించారు. అంతకుముందు కలెక్టరేట్ పక్కనగల ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ క్షత్రస్థాయిలో పరిశీలించారు. నెలవారీ పరిశీలనలో భాగంగా గోదాం చుట్టూ వీక్షంచి రక్షణ చర్యలను పరిశీలించారు. లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు, పోలీస్ అధికారులు 24/7 గట్టి బందోబస్తు ఏర్పాటు అలాగే రెవెన్యూ అధికారులు తరుచు గోదాం పరిసర ప్రాంతాన్ని పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు.

## అక్షర కలం దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన సిద్దిపేట్ డిపిఆర్ఓ రవికుమార్



అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి జనవరి 8 :

అక్షర కలం దినపత్రిక క్యాలెండర్ ను సిద్దిపేట జిల్లా డిపిఆర్ఓ రవికుమార్ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తమ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉన్న సమస్యలను ప్రభుత్వానికి నేరుగా తెలిసేటట్లు చేస్తూ వారికున్న సమస్యలను పరిష్కారం అయ్యేట్లు చేస్తున్న అక్షర కలం దినపత్రిక యజమాన్యానికి జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ సిబ్బంది మల్లికార్జున్ అక్షర కలం సిద్దిపేట జిల్లా స్టాపర్ వరయోగుల మురళీధర్ స్వామి, జర్నలిస్టులు మహమ్మద్ కుద్రత్ అలి, గుర్రపు శ్రీనివాస్, సతీష్ తదిదారులు ఉన్నారు.

## దృష్టిలోపం గల వారి కోసం ఆధునిక సదుపాయాలతో ప్రత్యేక శ్రవణ గ్రంథలయం ప్రారంభం

### రాష్ట్రంలోనే జిల్లాలో మొట్టమొదటిది.... జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

### అంధులు సౌండ్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి

### .....శాసనసభ్యులు చింతా ప్రభాకర్

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

దృష్టిలోపం (విజువల్లీ ఛాలెంజ్డ్) గల వారికి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్య, సమాచారం సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో సంగారెడ్డి జిల్లాలో అంధుల శ్రవణ గ్రంథలయం (సౌండ్ లైబ్రరీ) ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు.మహిళా శిశు, వికలాంగుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథలయంలో గురువారం అంధుల శ్రవణ గ్రంథలయాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య,శాసనసభ్యులు చింతా ప్రభాకర్, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అంజయ్యలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సౌండ్ లైబ్రరీ ద్వారా దృష్టిలోపం గల వారు కంప్యూటర్ వినియోగం, పుస్తక పఠనం, ఇంటర్నెట్ బ్రౌజింగ్ వంటి కార్యకలాపాలను స్వయంగా నిర్వహించగలరని తెలిపారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సహాయంతో కంప్యూటర్‌ను పూర్తి స్థాయిలో ఆపరేట్ చేయడం, చదువు, అభ్యాసం, డాక్యుమెంట్ల వినియోగం వంటి పనులు సులభంగా చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఈ లైబ్రరీలో భారతీయ భాషల స్కాన్ అండ్ రీడ్ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. దీని ద్వారా విజువల్లీ ఛాలెంజ్డ్ విద్యార్థులు ముద్రిత పుస్తకాలను నేరుగా స్కాన్ చేసి చదవగలరని చెప్పారు. ఆఫ్‌లైన్‌తో పాటు గూగుల్ ఏఐ ఆధారిత ఆన్‌లైన్ విధానాలు కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు.దృష్టిలోపం గల వారి వినియోగానికి అనుగుణంగా 10 ఏంజెల్ ప్లేయర్లు (డీజీ ప్లేయర్లు) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటి ద్వారా స్కాన్ చేసిన పుస్తకాలు, ఎడిటబుల్ ఫైళ్లు, పీడీఎఫ్ ఫార్మాట్లో ఉన్న పుస్తకాలను కాపీ చేసి వినియోగించుకోవచ్చని, కంప్యూటర్ అవసరం లేకుండానే తెలుగు, హిందీతో తదితర భారతీయ భాషల పుస్తకాలను ఆడియో రూపంలో వినే సౌకర్యం ఉందని, భారతీయ యాసతో స్పష్టంగా చదివే విధానం ఈ లైబ్రరీ ప్రత్యేక ఆకర్షణగా ఉందన్నారు. అలాగే బ్రెయిలీ ప్రింటింగ్ సదుపాయం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంగ్లీష్ లేదా తెలుగు భాషల్లో ఉన్న పుస్తకాలను (పీడీఎఫ్, జేపీజీ లేదా ముద్రిత రూపంలో) బ్రెయిలీ లిపిలోకి మార్చి ముద్రించడం ద్వారా దృష్టిలోపం గల వారు బ్రెయిలీ లిపి ద్వారా పుస్తకాలను చదవగలరని వివరించారు.ఈ సౌండ్ లైబ్రరీ దృష్టిలోపం గల విద్యార్థుల విద్యా పురోగతి, స్వావలంబనకు తోడ్పడటంతో పాటు ఆధునిక సాంకేతికతను వారికి మరింత దగ్గర చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.శాసన సభ్యులు చింతా ప్రభాకర్ మాట్లాడుతూ, ఎక్కడా లేని విధంగా దృష్టిలోపం గల వారి కోసం జిల్లాలో శ్రవణ గ్రంథలయం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. దివ్యాంగులు ఈ సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ ఆలోచన మేరకు ఈ సౌండ్ లైబ్రరీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సద్వినియోగం



చేసుకున్నప్పుడే దీని సార్థకత ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సహకారంతో దివ్యాంగులు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షంచారు.అంతకు ముందు లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకలు నిర్వహించి, ప్రత్యేక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు, వికలాంగుల సంక్షమ శాఖ అధికారి లలిత కుమారి, జిల్లా గ్రంథలయ కార్యదర్శి వసుంధర, పంచాయతీ రాజ్ శాఖ డీఈ దీపక్, వివిధ దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, డీడబ్ల్యూఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్





అక్షరకలం: నిర్మల్

గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరపు బోర్డు పరీక్షల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మొత్తం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో కలుపుకొని 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల్లో 6652 మంది ప్రథమ సంవత్సర, 6473 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొత్తం కలిపి 13125 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు వివరించారు. ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రిని నిర్దేశిత ప్రదేశాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వైద్య సిబ్బంది, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యం అయ్యే అధికారులందరికీ శిక్షణను ఇవ్వాలని తెలిపారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, డిఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సదర్మాట్ బ్యారేజీ మిగిలి ఉన్న పనులు తక్షణమే పూర్తి చేయాలి:

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అక్షరకలం: నిర్మల్



మామడ మండలం పొన్కల్ గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న సదర్మాట్ బ్యారేజీకి సంబంధించిన మిగిలి ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి కలెక్టర్ సదర్మాట్ బ్యారేజీని పరిశీలించారు. త్వరలో బ్యారేజీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, కార్యక్రమ ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షంచారు. ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యారేజీ ఆయకట్టు మీద రహదారి పనులు పూర్తి చేయాలని తెలిపారు. బ్యారేజీ నిర్మాణం దాదాపు పూర్తయిందని, మిగిలి ఉన్న పనులను కూడా ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు ఎస్పీ సాయి కిరణ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నీటిపారుదల శాఖ అధికారులు, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థుల లక్ష్య సాధనకు పదవ తరగతి పునాది వంటిది

### పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

### జిల్లా కలెక్టర్ హనుమంతు రావు





**యాదాద్రి భువనగిరి అక్షరకలం**

విద్యార్థులకు సమయం చాలా విలువైనదని, సమయానుకూలంగా కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం అడ్డగూడూరు మండలం కోటమర్తి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల కోసం ప్రత్యేకంగా సిద్ధం చేసిన స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు అనగానే మొదటగా భయపడతారని అలాంటి భయాలు ఏమి పెట్టుకోకుండా కష్టపడి స్టడీ మెటీరియల్ చదివితే పాస్ అవుతారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో పదవ తరగతి అనేది చాలా ముఖ్యమైనదని, ఇక్కడ పాస్ అయితేనే పై ఉన్నత చదువులకు వెళ్ళడానికి ఆస్కారం ఉంటుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు చదువు తో పాటు జీవితంలో ఎలా స్థిరపడాలో నేర్పిస్తుందని ఆయన అన్నారు. పదవ తరగతి విద్యార్థులు అందరూ కూడా ఫోన్ లకి, సోషల్ మీడియా కి టీవీ లకి బానిసలు కాకుండా పుస్తకాలపై శ్రద్ధ పెట్టాలన్నారు. వార్షిక పరీక్షల వరకు రోజు ఉదయం నాలుగు గంటలకు లేచి చదవడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు హిత బోధ చేశారు. జిల్లాలోని మారుమూల ప్రాంతమైన ఈ గ్రామంలో ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన నేస్తం ఫౌండేషన్ వారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.

# ఐలేని మల్లన్నను దర్శించుకున్న బీసీ సెల్ అధ్యక్షులు గండు నరేష్



**వలిగొండ అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నర్సాపురం గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు గండు నరేష్ యాదవ్ ఐలేని మల్లన్నను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

# బొడ్డు వెంకన్న కు నివాళి

## సహాయం చేసిన కాంగ్రెస్ నేత "చల్లా కృష్ణ"

**అక్షర కలం/ దానవాయిగూడెం:**

పాలేరు నియోజకవర్గ పరిధిలోని 59వ, డివిజన్ దానవాయిగూడెం కి చెందిన " బొడ్డు వెంకన్న" ఇటీవల కాలంలో అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు తుంభూరు దయాకర్ రెడ్డి సలహామేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు "చల్లా కృష్ణ " మృతుల కుటుంబాన్ని పరామర్శించి , ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి మనోధైర్యం ని నింపారు, గురువారం రోజు"దశదిన కార్యక్రమానికి " తమ వంతు సహాయంగాలి "చల్లా కృష్ణ" 5,000/ రూపాయలు కుటుంబసభ్యులకు అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లపుడూ కాంగ్రెస్ పార్టీ తరుపున అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చల్లా కృష్ణ టీమ్ సభ్యులు పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు .



# రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం : ఎస్సై జగదీష్




**అక్షర కలం/ తిరుమలాయపాలెం:**

రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తిరుమలాయపాలెం ఎస్ఐ జగదీష్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఆర్టీసీ డ్రైవర్లకు ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతపై తిరుమలయపాలెం పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..రోడ్డు భద్రతపై అవగాహన అత్యంత ముఖ్యమైన అంశమని, ఒక్క క్షణం అజాగ్రత్త, నిర్లక్ష్యమే రోడ్డు ప్రమాదానికి కారణమై ప్రాణం తీస్తుందని అన్నారు. రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను నాశనం చేస్తున్నాయని పేర్కొన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్బెల్ట్ పెట్టుకోకపోవడం లాంటివి ట్రాఫిక్ ఉల్లంఘనలేనని తెలిపారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని,ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను వెంట తీసుకెళ్లాలన్నారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవ్ చేయాలన్నారు. మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నట్లు వెల్లడించారు.

# టెట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనవరి 8**




టెట్ఉ2026 పరీక్షల నిర్వహణలో భాగంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో నిర్వహించిన టెట్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ పరీక్ష కేంద్రంలో సెషన్ఉ×కు మొత్తం 100 మంది అభ్యర్థులు కేటాయించగా, అందులో 87 మంది హాజరై 13 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అదే విధంగా సెషన్ఉ××కు 100 మంది అభ్యర్థులు కేటాయించబడగా, 56 మంది హాజరై 44 మంది గైర్హాజరయ్యారని కలెక్టర్ వివరించారు. రెండు సెషన్లలోనూ పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు, పరీక్ష నియమ నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

# గ్రేస్ సర్వీస్ సొసైటీ సేవలుఅభినందనీయం.



**అక్షర కలం/భద్రాచలం**

గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో జి ఎస్ ఎస్,చర్ల ఏరియా నాయకులు పాస్టర్ పున్నంసొలొమోను,అధ్యక్షతన ఉచితముగా దుప్పట్లు చీరలు పంపిణి చేసారు. చర్ల మండలం కుర్నపల్లి తదితర గ్రామాల్లో గ్రామ పంచాయితీ సర్పంచ్ శ్యామల, తిరుపతిరావు, చేతుల మీదుగా నలభైఐదుఅదేవిధంగాదుమ్ముగూడెం మండలంలో చేరుపల్లి, తూరుబాక తదితర గ్రామాల్లో ముప్పై నాలుగు సర్పంచ్ కొరస దుర్గ, ఉప సర్పంచ్ రేసు కుమారి, సర్పంచ్ శైలజ, చేతుల మీదుగా దుప్పట్లు, చీరలు ఉచితముగా పంపిణి చేసారు. ఈ యొక్క కార్యక్రములో చర్ల ఏరియా నాయకులు పున్నం సొలోమోన్, సంఘ కాపరి. జి. జాన్ విక్టర్, సంఘ కాపరి. పి. రత్న కుమారి, సంఘ కాపరి. సాధన పల్లి. వేణి కుమారి, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.. వి.శివనాయక్

**అక్షర కలం/భద్రాచలం**

భద్రాచలంలోనేషనల్ యూత్ డే సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మండల్ లీగల్ సర్వీసెస్ అథరిటీ వారి ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో భద్రాచలం ప్రధమ శ్రేణి న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీసెస్ ఆధారిటీ చైర్మన్ వి. శివ నాయక్ మాట్లాడుతూ యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ భూతాన్ని తరిమి కొట్టాలని, స్వామివివేకానంద,సుభాష్ చంద్ర బోస్ వంటి మహనీయుల జీవితాలనుఆదర్శంగాతీసుకొని,లక్ష్యంనిర్దేశించుకొనిచక్కగాచదువుకొని జీవితం లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. వివిధ చట్టాల కోసం విద్యార్థులకి అవగాహన కల్పిస్తూ, విద్యార్థి దశనుండే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతీ ఒక్కరు చట్టాలు తెలుసుకొని భాధ్యత కలిగిన పౌరులు గా ఉండాలని తెలిపారు. అడిషనల్ జ్యూడిషియల్ ప్రధమశ్రేణి న్యాయమూర్తి దుర్గా భవాని, మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని కలిగి చదువులో ముందంజ వేయాలని నేటి యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని, ఉచిత న్యాయ సహాయం అందించడమే లీగల్ సర్వీసెస్ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియన్ అధ్యక్షులు కోట దేవదానం, న్యాయవాదులు పడిసిరి శ్రీనివాస్, పేరాల నాగరాజు, పేరాల వెంకటేశ్వర్లు,పామరాజు,తిరుమలరావు, టి. సంధ్యారాణి, సతీష్, భాషం శారద, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్, లెక్చరర్లు రాగ సుమ, అధ్యాపక బృందం,డ్రగ్ డీ అడిక్షన్ సెంటర్ నుండి శ్రీకాంత్, మండల్ లీగల్ సర్వీసెస్ సిబ్బంది , పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# సైబర్ సురక్షత - జాతీయ భద్రత అవగాహన సదస్సు.. ఎస్ఐ. మేడ. ప్రసాద్




**అక్షర కలం/బూర్గంపాడు**

భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలం సైబర్ సురక్షత – జాతీయ భద్రత అవగాహన సదస్సును బూర్గంపాడు ఎస్సై మేడ ప్రసాద్ సారపాక గ్రామంలో నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సైబర్ క్రైమ్ అంటే ఏమిటో తెలియజేస్తూ కంప్యూటర్ సిస్టమ్స్ లేదా ఇతర నెట్వర్క్ లను ఉపయోగించి చేసే నేరాలను సైబర్ నేరాలుగా పరిగణిస్తారని, ఇది వ్యక్తిగత మరియు ఆర్థిక భద్రతలకు సంబంధించిన నేరాలు కావచ్చని తెలియజేశారు, ప్రజల వద్ద నుండి అక్రమంగా డబ్బు సంపాదించడానికి, కొంతమందివ్యక్తిగత ే,ఆర్థికపరిస్థితిని, వారి భద్రతను దెబ్బతీయడానికి, ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నూతన యాప్లను పరిచయం చేస్తూ వీటి ద్వారా అధిక డబ్బులు సంపాదించవచ్చని అసత్యపు ప్రచారాలు చేసి యాప్ ల ద్వారా వారికి తెలియకుండానే వారి అకౌంట్లో గల డబ్బులను మాయం చేస్తున్న సైబర్ నేరగాళ్లు విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెలియని యాప్లను లింకులపై క్లిక్లు చేయరాదని, తెలియని మెసేజ్లకు ఎవరు స్పందించవద్దని, ప్రజలు తమ బ్యాంకు ఖాతా విషయంలో వారి వివరాలు పాస్వర్డ్ లను బయటి వ్యక్తుల కు ఎవరితోనూ పంచుకోరాదని, ఆన్లైన్ మోసాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ప్రజలు వీటి మాయలో పడి జీవితాలను పాడు చేసుకోవద్దని, ఒకవేళ తెలియక ఇటువంటి సైబర్ క్రైమ్ మోసాలు జరిగినప్పుడు ప్రజలు అప్రమత్తమై వెంటనే పోలీసులకు పొందొమ్మి ముప్పు కిడయల్ చేసి ఫిర్యాదు చేయాలని బూర్గంపాడు మండల ప్రజలకు ఎస్సై మేడమ్ ప్రసాద్ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సై ఇస్సనపల్లి నా గబిక్షం, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, రాజకీయ నాయకులు, యువత పాల్గొన్నారు.

# జనవరి 11న ఒడ్డె ఓబన్న జయంతి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




జనవరి 11న ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ నందు ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎర్దనూరు చౌడమ్మ జాతరలో పాల్గొన్న జగ్గారెడ్డి!

### చౌడమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగ్గారెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**



కంది మండలం ఎర్దనూరు గ్రామంలో జరిగిన శ్రీ చౌడమ్మ తల్లి జాతర ఉత్సవంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరయ్యారు. చౌడమ్మ తల్లి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చౌడమ్మ తల్లి చరిత్ర గురించిన విశేషాలను వివరిస్తూ, ఒగ్గు కళాకారులు పాడిన పాటలను విన్నారు. ఎర్దనూరు గుట్టపైన కొలువైన దేవతామూర్తులను దర్శించుకున్నారు. చౌడమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి జూలకంటి ఆంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రఘుగౌడ్, ఎర్దనూరు సర్పంచ్ పంబళ్ల జ్యోతి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టన్న కుటుంబాన్ని పరామర్శించిన రాకొండా గ్రామ సర్పంచ్. - రూ,5, వేల ఆర్థిక సహాయం...

**(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి జనవరి 08,)**

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని రాకొండా గ్రామంలో కిష్టన్న అనే వృద్ధుడు అనారోగ్యంతో గురువారం మృతి చెందడం జరిగింది. మృతి చెందిన కిష్టాపురం కిష్టన్న కుటుంబ సభ్యులను రాకొండ గ్రామ సర్పంచ్ గాదం పుల్లయ్య పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ, 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ ఉపసర్పంచ్ నరేష్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు నరహరి, నాయకులు ఆంజనేయులు, మొగులయ్య, కిష్టన్న, తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలను బహుకరించే సాంప్రదాయం కొనసాగాలి;

**మహేశ్వరం జి.జి.హెచ్ సూపరిండేంట్ బి.నాగేందర్:**



**హైదరాబాద్: జనవరి 8, ( అక్షర కలం న్యూస్):**

పర్యావరణ పరిరక్షణ కోసం పరస్పరం మొక్కలను బహుకరించే సాంప్రదాయం కొనసాగాలని జి.జి.హెచ్ మహేశ్వరం సూపరిండేంట్ బి.నాగేందర్ గారి ఆధ్వర్యంలో వనస్థలీ పురం ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం గిఫ్ట్ ఎ ప్లాంట్ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా డా.నాగేందర్ మాట్లాడుతూ, భవిష్యత్ తరాల కోసం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం కేవలం అత్యధికంగా మొక్కల పెంపకం జరగాలని, అది "గిఫ్ట్ ఎ ప్లాంట్ " కార్యక్రంగా ఉండాలన్నారు. అనంతరం వనస్థలిపురం ఆర్ఎంఓ డాక్టర్ జయమాల మాట్లాడుతూ, సమాజ ప్రయోజనాల కోసం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అనస్థీయా విభాగం ఎచ్ఓడి డా. సాధన, అసోసియేట్, అసిస్టెంట్ సీనియర్ రేసిడేన్సీ వైద్యులు వివిధ రకాల మొక్కలను ఆసుపత్రి పచ్చదనం కోసం బహుకరించారు. ఈ కార్యక్రమంలో జి.ఎమ్ సి వైస్ ప్రిన్సిపాల్ డా. ఉమాశంకర్, డాక్టర్ సుజాత, డాక్టర్ దామోదర్, డాక్టర్ రాజ్ కుమార్ డాక్టర్ సంధ్య, డాక్టర్ భార్గవ్, డాక్టర్ జోహ్రా తో పాటు ఆసుపత్రికి సంబంధించిన పూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

# మందమర్రి ఏరియాను సందర్శించిన డైరెక్టర్ (ఈఅండ్ ఎం)



**మందమర్రి/ చెన్నూరు జనవరి 08 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రి ఏరియాను సందర్శించిన డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు, ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ వారికి గురువారం పుష్పగుచ్చం అందజేసి, శాలువ తో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. జి.ఎం రాధాకృష్ణ తో కలిసి కేకే ఓసి గనిని, 28 మెగావాట్స్ సోలార్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు. కే కే ఓ సి గని వ్యూ పాయింట్ నుండి పని స్థలాలను పరిశీలించారు. అనంతరం మందమర్రి మోడల్ స్కూల్ వద్ద గల 28 మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు. పవర్ ప్లాంట్ యొక్క పూర్తి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సోలార్ ప్లాంట్ లో ఏర్పాటుచేసిన బిఈఈఎస్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను పరిశీలించారు. విధినిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, పని విధానాన్ని మెరుగుపరుచుకోవడం గురించి, తగు సూచనలు సలహాలను సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి. సీతారామం జనరల్ మేనేజర్ సోలార్, వై. విజయ శేఖరబాబు జి.ఎం ఎస్.ఓ.టు డైరెక్టర్ ఈ అండ్ ఎం, మందమర్రి ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జ, ఎస్. శ్రీనివాస్ ఏజీఎం ఎస్.టి.పి.పి, ఎం. కేశవరావు డీ.జీ.ఎం సోలార్ కార్పొరేట్, ఆర్. నరేష్ డి.వై ఎస్.ఇ ఈ అండ్ ఎం, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# వరి నారు కొనలు తుంచి నాటు వేయుట వలన కలుగు లాభాలపై అవగాహన

**మందమర్రి/ చెన్నూరు జనవరి 08 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రి మండలం సారంగపల్లి గ్రామ శివారు రైతులకు, వ్యవసాయ కళాశాల, పొలాస కృషి అనుభవ కార్యక్రమ విద్యార్థులకు మందమర్రి వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి నాట్లు వేసేముందు నారు కొనలు తుంచుటవలన కలుగు లాభాలపై గురువారం అవగాహన కల్పించారు. యాసంగి వరిలో కాండము తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుందని, పురుగు తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు దాదాపు 60 శాతం దిగుబడులు నష్టపోవాల్సి వస్తుందని తెలుపుతూ, ఈ పురుగు యాజమాన్యంలో భాగంగా యాంత్రిక లేదా భౌతిక నియంత్రణ పద్ధతి అయినటువంటి నారు కొనలు తుంచు పద్ధతిని పాటించి ఆదిలోనే ఈ కాండం తోలుచు



పురుగును అరికట్టి అధిక దిగుబడులు పొందవచ్చునని, దీనిలో భాగంగా నారుమడి నుండి నారును తీసినప్పుడే నారు కొనలను తుంచి బురదలో కలిపి నారును ప్రధాన పొలంలో నాటు వేయుటకు వినియోగించడం ద్వారా 20 రోజుల వరకు కాండము తోలుచు పురుగు పంటపై ఆశించకుండా పంటను కాపాడుకోవచ్చని, తద్వారా రైతుకు పురుగుమందుల పిచికారి రూపములో అయ్యే పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవచ్చునని, తగ్గిన రసాయనిక పురుగుమందుల వినియోగంతో పర్యావరణము కలుషితము కాకుండా కాపాడుకోవచ్చునని, తక్కువ సమయము, శ్రమ కూడా ఆదా అవుతుందని రైతు సోదరులందరూ నారుమడిలోనే నారు కొనలను తుంచి నాటు వేయుట ద్వారా ఈ పీక పురుగును సమర్థవంతంగా అరికట్టవచ్చునని అవగాహన కల్పించారు.

# గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టిన సర్పంచ్ సామ సరస్వతి రాంరెడ్డి



**వలిగొండ అక్షరకలం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామంలో ఉన్న చెత్తను తొలగించేందుకు గ్రామ సర్పంచ్ సామ సరస్వతి రాంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందితో గురువారం గ్రామంలోనీ పలు కాలనీలలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు చెత్తను గ్రామపంచాయతీకి సంబంధించిన వాహనంలో వేయాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలు గ్రామ పరిశుభ్రత లో భాగంగా నూతన పాలకవర్గానికి ప్రజలు సహకరించాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే గ్రామం అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బడక శ్రీనివాస్, సెక్రెటరీ లాలయ్య, గూడూరు సుగుణమ్మ యాదిరెడ్డి, వాకిటి మంజుల, మచ్చేందర్ రెడ్డి, శ్యామల చైతన్య నాగిరెడ్డి, సోలిపురం బుచ్చిరెడ్డి, సామ రాజేందర్ రెడ్డి, బత్తుల బిక్షపతి, వాకిటి కొండల్ రెడ్డి, నర్సిరెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి లో నర్సరీని ప్రారంభించిన సర్పంచ్



**ఆత్మకూరు (ఎం) అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని సర్వేపల్లి గ్రామంలో గురువారం స్థానిక సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి నర్సరీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నర్సరీ లో మొక్కలు పెంచి గ్రామం చుట్టూ మొక్కలు నాటి పెంచడం వలన ఆక్సిజన్ తో పాటు వర్షాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇంజ నరేష్, జిపిఓ సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ దంతూరి శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ పొనగానీ అండాలు, వార్డ్ మెంబర్ మచ్చ రాజు, ముక్కాముల నర్సయ్య, మచ్చ రామచందర్, బద్దుల జాంగిర్, ఇంజామూరి సంధ్య,మచ్చ మంజుల, కల్వకుంట్ల యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ల ఫోరం అధ్యక్షని సన్మానించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**ఆత్మకూరు (ఎం)అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ దగ్గర ఆత్మకూర్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డిని గురువారం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో గ్రామాలు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. ఆత్మకూర్ మండలం వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచ్లందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న పార్టీలకు అతీతంగా నా వంతు సహయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మరెడ్డి,మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేంద్ర గుప్తా, ఓ బి సి మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, సింగల్ విండో డైరెక్టర్ తండా నరసింహ, కట్టెకోల హనుమంతు, పరకాల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భార్య పిల్లలను రోడ్డుపాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**విలేకరుల సమావేశంలో షేక్ కరీమున్నీసా**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం, వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని మొదటి భార్య పిల్లలను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ రోడ్డుపాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం శ్రీనివాస్ నగర్ కు చెందిన షేక్ కరిమున్నీసా ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. షేక్ ఇబ్రహీంతో తనకు 30 ఏళ్ల క్రితం వివాహం జరిగిందని, తనకు పెళ్లీడుకొచ్చిన కొడుకు కూతురు ఉన్నారని, తన భర్త వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని మరోచోట కాపురం పెట్టారని, తమను తమ పిల్లలను పట్టించుకోవడంలేదని ఆవేదన వెల్లుబుచ్చారు, తమకు పెళ్లయిన నాటి నుంచి శ్రీనివాస్ నగర్ లోనే ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నామని , తాము నివాసం ఉంటున్న గృహానికి కొంతమంది వ్యక్తులు వచ్చి బలవంతంగా తమ సామాన్లను రోడ్డుపై వేసి దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. తన భర్తకు వారసత్వంగా చెందిన ఇంట్లో 30 ఏళ్లగా ఇదే ఇంట్లో నివాసం ఉంటున్నామని, తన భర్త వేరే మహిళతో కాపురం ఉంటున్న తరుణంలో తాము ఎక్కడ ఉండాలని ఆవేదన వ్యక్తం చేశారు. సిటిజన్ యాక్ట్ లో తన మామ ఫిర్యాదు చేసి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని, తమ్ము నివాసం ఉంటున్న ఇంటిని తమ పిల్లలకు చెందకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పోలీసులకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోతుందని కన్నీటి పర్యాంతం అయ్యారు. నన్ను నా పిల్లలను రోడ్డుపాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఇతర అధికారులను వేడుకున్నారు.




# రోడ్డు భద్రతే లక్ష్యం.. ప్రాణాల రక్షణే ముఖ్యం...

**టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి**

**రోడ్డు భద్రత అవగాహనలో భాగంగా సంగారెడ్డి లో ఐబి నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించిన రవాణా శాఖ**

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా గురువారం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐబి నుండి జిల్లా కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో వివిధ బైక్ షోరూం లకు చెందిన



ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రాణాలు చాలా విలువైనవని, నిర్లక్ష్యంతో ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకమని తెలిపారు.డీఎస్పీ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ, రోడ్డు సేఫ్టీ నిబంధనలను క్రమశిక్షణతో పాటిస్తే ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చన్నారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని సూచించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరి కావాలని తెలిపారు.జిల్లా రవాణా అధికారి అరుణ మాట్లాడుతూ, రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షతంగా ప్రయాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి అరుణ, డీఎస్పీ సత్తయ్య గౌడ్, రవాణా శాఖ సభ్యులు తాహెర్, సంబంధిత అధికారులు, సిబ్బంది, వివిధ బైక్ షోరూం ల ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# చైల్డ్ పోర్నోగ్రఫీ కేసులో వ్యక్తిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

సోషల్ మీడియాలో చిన్న పిల్లల అశ్లీల ( చైల్డ్ పోర్నోగ్రఫీ) వీడియోలను చూసి షేర్ చేసిన కేసులో ఒక వ్యక్తిని ఖమ్మంలో అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఈ కేసు వివరాలకు వెళ్తే మరియు ,(నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్సప్లోయిటెడ్ చిల్డ్రన్ ) ఆధ్వర్యంలో సోషల్ మీడియాలలో జరిగే మానిటరింగ్ లో భాగంగా ఫేసుబుక్ లో చైల్డ్ పోర్నోగ్రఫీ చూసి, షేర్ చేసిన కేసులో (చైల్డ్ సెక్సువల్ ఎక్సప్లోయితతిన్ అండ్ అబ్యూస్ మెటీరియల్) కంటెంట్ ఆధారంగా నమోదు చేసిన కేసులో భాగంగా. వి, నిరంజన్ కుమార్, 40 సం,రాల వ్యక్తిని ఖమ్మంలో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆన్లైన్లో గాని, ఇంటర్నెట్లలో గాని, సోషల్ మీడియాలో గాని ఎవరైనా చైల్డ్ పోర్నోగ్రఫీ గురించి సెర్చ్ చేసిన గాని , చూసినా గాని, షేర్ చేసిన గాని, చట్ట ప్రకారం నేరస్తులు అవుతారని తెలిపారు. ఈ కేసును దర్యాప్తు చేసిన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఫణిందర్, ఇన్స్పెక్టర్ కె.నరేష్, ఎస్ఐలు రంజిత్ కుమార్, విజయకుమార్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం నాడు జిల్లాలో పర్యటించారు. అందులో భాగంగా పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం వాస్తవ్యులు, మాజీ జడ్పీటీసీ ఇంటూరి బేబి మాతృమూర్తి, మాజీ డీసీసీబీ డైరెక్టర్ శేఖర్ అత్తయ్య నూకారపు వీరమ్మ పెద్దకర్మ కు హాజరై ఆమె చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళులర్పించారు. అలానే వీరమ్మ భర్త రామనాథంను వారి కుటుంబ సభ్యులను నామ పరామర్శించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నామ వెంట తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్, కూసుమంచి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న, బెల్లం వేణుగోపాల్, వేముల వీరయ్య, జిల్లా నాయకులు, మల్లీడి వెంకన్న, కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాదరావు, మాజీ జడ్పీటీసీ వై వరప్రసాద్, రామచంద్రనాయక్, నాయకులు మట్టా వెంకటేశ్వరావు, బాలాజీ, శ్రీను, ఊడుగు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.అంతకు ముందు ఖమ్మం కార్పొరేషన్ మూడవ పట్టణ వాస్తవ్యులు కాంపాటి రామచంద్రయ్య ఇటీవల పరమపదించారు కాగా నామ నాగేశ్వరరావు వారి స్వగృహానికి వెళ్లి రామచంద్రయ్య చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. వారి కుమారులు కాంపాటి అనంతరామయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు ను పరామర్శించారు.ఈ కార్యక్రమం లో తాళ్లూరి శ్రీనివాసరావు, బాతురాజు కనకయ్య, వాకాదాని కోటేశ్వరరావు, పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు.



# శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర ను అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలి.

### శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర విధి నిర్వహణపై జోనల్, సెక్టార్స్ అధికారులకు శిక్షణ.

### అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి.

ములుగు అక్షరకలం




శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర ను జోనల్, సెక్టార్స్ అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి అన్నారు.ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మేడారం జాతరను పటిష్టంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలో భాగంగా మేడారం జాతర లో విధులు నిర్వహించనున్న జోనల్, సెక్టార్స్ అధికారులకు గురువారం మేడారం హరిత హోటల్ లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి శిక్షణ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం జాతర ప్రాంతాన్ని సమగ్రంగా 12 జోన్లుగా విభజించి, వాటికి సంబంధించిన 62 మంది జోనల్ అధికారులకు, అలాగే 51 సెక్టార్లకు చెందిన 179 మంది సెక్టార్ అధికారులకు నియమించడం జరిగినదని తెలిపారు. జాతర సమయంలో చేపట్టాల్సిన బాధ్యతలు, నిర్వహణ విధానం, ప్రజల భద్రత, రవాణా నియంత్రణ, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై అధికారులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రతి అధికారికి స్పష్టమైన మార్గదర్శకాలతో కూడిన ాూ్రా మాన్యువల్‌ను అందజేశామని అదనపు కలెక్టర్ తెలిపారు.జాతర సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు పక్క ప్రణాళికతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.జాతర నిర్వహణలో ఆధునిక సాంకేతికతను వినియోగించనున్నట్లు తెలిపారు. డ్రోన్ సర్వైలెన్స్ ద్వారా జనసందోహాన్ని పర్యవేక్షంచడంతో పాటు, క్షత్రస్థాయిలో పనిచేస్తున్న అధికారులకు మాస్టర్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తామని అన్నారు. దీంతో సమస్యలు తలెత్తిన వెంటనే గుర్తించి, తక్షణమే పరిష్కరించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జంపన్న వాగు ప్రాంతం లో జన సందోహం ఎక్కువగా ఉంటుందని, అధికారులు అప్రమంతగా ఉండాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా 3 షిఫ్టుల్లో గజ ఈతగాళ్లు సిద్ధంగా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు.వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జాతరను విజయవంతం చేయాలని, ప్రతి అధికారి తనకు కేటాయించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జోనల్, సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మ్యారేజ్ బ్యూరో వ్యవస్థకు సహకరించాలి



అక్షర కలం నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి గారి నివాసం హైదరాబాదులో ఆల్ ఇండియన్ మ్యారేజ్ బ్యూరోస్ మెడియేటర్స్ సొసైటీ సంస్థ సభ్యులు కలిసి మ్యారేజ్ బ్యూరో వ్యవస్థకి సహకరించాలని కోరారు. పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు ఈ కార్యక్రమంలో కోట్ల సునీత దేవి జిల్లా అధ్యక్షురాలు కట్టా సుధాకర్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగిరెడ్డి పద్మారాంరెడ్డి లక్ష్మ శ్రీనివాస్ నాయక్ మిర్యాలగూడ సుగుణయ కందుల విజయ్ కుమార్ గుండెబోయిన రాముల యాదవ్ దాసరి కృష్ణ కారం పార్వతమ్మ ఉప్పల్ ప్రభాకర్ కొమ్ము అమృత సంస్థ ఫౌండర్ రమేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదు

ఆరోగ్య సమస్య అయినా మానసిక సమస్య అయినా పరిష్కారం ఉంది

సమస్య ఇతరులకు తెలియజేసినప్పుడే పరిష్కారం లభిస్తుంది

అమ్మాయిలు మానసిక ఒత్తిడిని జయించాలి

మండల ప్రత్యేక అధికారి డాక్టర్ జివి రమేష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

వ్యక్తిత్వ వికాసం, మానసిక వికాసం పై వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల సంక్షమ శాఖ కళాశాల వసతిగృహం ఏ , బి నందు, మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల కాలేజ్ అప్పాజీపేట, నల్లగొండ నందు గురువారం






అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి డాక్టర్ జి వి. రమేష్, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి హాజరై విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక రకాలైన సంక్షమ కార్యక్రమాల్ని ప్రవేశపెట్టింది. విద్యార్థినులు వారి లక్ష్యం వైపు ప్రయత్నం చేసి మంచి ఫలితాలను సాధించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఏదైనా సమస్య వచ్చి ఒత్తిడికి గురైనట్లయితే తోటి విద్యార్థినిలతో తెలియజేయాలి, కళాశాల అధ్యాపకులకు గాని ప్రిన్సిపాల్ కానీ తెలియజేయాలి. సమస్య ఇతరులకు తెలియజేసినప్పుడే పరిష్కారం లభిస్తుంది. ఆరోగ్య సమస్య అయినా మానసిక సమస్య అయిన అన్నింటికీ పరిష్కారం ఉంది. ఆత్మహత్యలు అనేది ఏ సమస్యకు పరిష్కారం కాద ని తెలియజేశారు. సమావేశంలో ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ విజయ్ ముఖ్యంగా విద్యార్థినులలో ఉండే మానసిక సమస్యలు, హార్మోన్ల సమతుల్యత లోపించడం వలన వచ్చే సమస్యలు, ఒత్తిడిని జయించే విధానాన్ని, సమస్యలు ఉత్పన్నం అయినప్పుడు తీసుకోవలసిన చర్యలు, పలు విషయాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల వసతి గృహానికి చెందిన 250 మంది విద్యార్థినులు, బీసీ గురుకులానికి సంబంధించిన 500 మంది విద్యార్థినిలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా ఇజాస్ ఇక్తియర్ వసతి గృహ సంక్షమ సంక్షమ అధికారినిలు రమ్య సుధ, సునీత, బిసి గురుకులానికి సంబంధించిన ప్రిన్సిపాల్ భవాని, దుబ్బ అరుణ, కళాశాల అధ్యాపక బృందం హాజరైనారు.

## గ్రామపంచాయతీ కార్మికులపై సర్పంచుల వేధింపులు ఆపాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మనారాయణ

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



గ్రామపంచాయతీ కార్మికులపై ఇటీవల ఎన్నికల్లో గెలిచిన కొత్త సర్పంచ్ లు వేధింపులకు గురి చేస్తున్నారని వీటిని వెంటనే ఆపకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మనారాయణ ఒక పత్రిక ప్రకటనలో హెచ్చరించారు. నల్గొండ జిల్లాలో గ్రామపంచాయతీలో పనిచేస్తున మల్టీపర్పస్ వర్కర్స్ ను ఎన్నికల్లో కొత్తగా గెలిచిన సర్పంచులు తమకు నచ్చిని వారిని తొలగిస్తామని వేధింపులకు గురి చేస్తున్నారని వీటిని ఆపే విధంగా జిల్లా అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్న పంచాయతీ కార్యదర్శులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సంవత్సరాల తరబడి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాల్సిన సర్పంచులే గెలవగానే తొలగిస్తామని వేధించడం బెదిరించడం ఏరకమైన న్యాయమని ప్రశ్నించారు. సర్పంచులు పంచాయితీ పాలన ప్రజా సమస్యలపై పెట్టాలని కోరారు.ఇప్పటికే కొన్ని మండలాలలో అనేక గ్రామపంచాయతీలో ఇలాంటి ఘటనలు యూనియన్ దృష్టికి వచ్చాయని దీని నివారించడం కోసం జిల్లా కలెక్టర్, డిపిఓ కార్మికులను తొలగించకుండా వేధించకుండా సర్కులర్ ద్వారా తగిన ఆదేశాలను జారీ చేయాలని లేకపోతే కార్మికులందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# విద్యతో పాటు, క్రీడలు ముఖ్యమే

### ప్రైవేటు విద్యా యాజమాన్యాలు పేద విద్యార్థుల కు ఎల్లవేళలా సహాయం అందించాలి

### వచ్చే సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభం

### భవిష్యత్ లో నల్గొండ ను స్మార్ట్ సిటీగా మారుస్తాం

### 200 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు, 700 కోట్ల తో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ








మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు విద్యతోపాటు, క్రీడలు ముఖ్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా, చర్లపల్లి వద్ద ఉన్న విపస్య పాఠశాలలో నిర్వహించనున్న 2 రోజుల అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మనిషి చురుకుగా ఉండడానికి క్రీడలు ఎంతో ముఖ్యమని అన్నారు. కొన్ని పాఠశాలలు అధిక జీపీఏలు సాధించాలన్న లక్ష్యంతో విద్య పైన దృష్టి సారిస్తున్నాయని, క్రీడల పట్ల కూడా దృష్టి పెట్టాలని అన్నారు. అలాగే ప్రైవేటు విద్యా యాజమాన్యాలు పేద విద్యార్థుల కు ఎల్లవేళలా సహాయం అందించేలా చూడాలన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని, ఓడిన వారు బాధపడకూడదని మరోసారి పట్టుదలతో ఆడి గెలుపు సాధించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంలో భాగంగా ఒక్కొక్కటి 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని, నల్గొండ జిల్లా కేంద్రంలో ఎస్ఎల్బీసీ వద్ద నిర్మిస్తున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల భవనం నిర్మాణంలో ఉందని తెలిపారు. తరగతి గదులు, డార్మెంటరీ, డైనింగ్, కిచెన్, క్రికెట్ ఫుట్బాల్ స్టేడియంలతో ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగ్గా వీటిని నిర్మిస్తున్నామని, వచ్చే సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభం అవుతాయని మంత్రి తెలిపారు. పాఠశాల, కళాశాల వదిలిన వెంటనే ఉద్యోగం వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం వీటిని రూపొందిస్తున్నదని, ప్రతి విద్యార్థి జీవితంలో రాణించేలా చదువుకోవాలని కోరారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటవుతున్నందున భవిష్యత్ లో నల్గొండ ను స్మార్ట్ సిటీగా ఏర్పాటు చేస్తామని, ఆర్ అండ్ బి ద్వారా 200 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని, 700 కోట్ల రూపాయలతో పట్టణంలో భూగర్భ డ్రైనేజీ నిర్మిస్తున్నామని, నల్గొండను హైదరాబాద్ కు మోడల్ గా చేయాలనే సంకల్పంతో ఉన్నట్లు మంత్రి తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 12 కోట్ల రూపాయలతో నల్గొండ పట్టణంలోని బొట్టుగూడ ప్రాథమిక పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడం జరిగిందని, త్వరలోనే ఈ పాఠశాల ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో క్రీడలు చాలా అవసరమని, శారీరకంగా, మానసికంగా ఉండేందుకు క్రీడలు తోడ్పడతాయని అన్నారు. ప్రభుత్వం తరపున విద్యార్థులకు అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని, ఓడిన, గెలిచినవారు క్రీడలను సమానంగా తీసుకోవాలన్నారు. నల్గొండ ఆర్డిఓ



వై. అశోక్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, డిటిసి వాణి, పాఠశాల యాజమాన్యం, తదితరులు ఉన్నారు.

## 4లేబర్ కోడ్ లు రద్దు చేయాలి

సంతకాల సేకరణ

19న ప్రధానమంత్రికి కలెక్టర్ ద్వారా వినతి

అక్షరకలం నల్గొండ

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 19న జిల్లా కలెక్టర్ ద్వారా ప్రధానమంత్రి కి పంపే వినతి పత్రంపై ఎఫ్సిఐ గోదాం హమాలీలతో సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ 4 లేబర్ కోడ్లను అమలు, విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లు, విబి జి రామ్ జి చట్టం, బీమా రంగంలోనికి 100శాతం



విదేశీ పెట్టుబడులకు అనుమతి, అణు రంగంలోనికి ప్రవేట్ కంపెనీలకు అనుమతినిస్తూ చేసిన చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రజల హక్కులను కాలారాయడమే కాక, రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసిందని అన్నారు. ఒక వైపున ప్రజాసంక్షమం వల్లిస్తూనే బీజేపీ పాలనలో కార్పొరేట్ సంస్థలకు రూ.16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చిందని ఆరోపించారు చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీ వంటి బడాపెట్టుబడి దారులకు కారుచౌకగా అమ్ముతున్నారని అన్నారు. అత్యంత ప్రమాదకరమైన 4 లేబర్ కోడ్లను అమలు, విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లు, విబి-జి రామ్ జి చట్టం, బీమా రంగంలోనికి 100శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి, అణు రంగంలోనికి ప్రవేట్ కంపెనీలకు అనుమతినిస్తూ చట్టాలను చేశారు.కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాలతో నల్లగొండ జిల్లాలో ఉన్న కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు తీవ్రంగా మేము నష్టపోతున్నారాని. నల్లగొండ జిల్లా గత 5 సం?రాలలో కొంత కాలం కరువుతో అల్లాడుతున్నాము. ఎక్కువ మంది రైతాంగం విద్యుత్ పంపుసెట్లతోనే సేద్యం చేస్తున్నారు.

## అందుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయి బ్రెయిలీ..ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి

అక్షరకలం నల్గొండ

అంధుల అక్షర ప్రధాత అయిన లూయి బ్రెయిలీ 1809 సంవత్సరంలో జనవరి 4వ తేదీన ప్యారిస్ నందు జన్మించి అతి చిన్న వయసులోనే కంటి చూపులు కోల్పోయి ఆత్మ సైర్యం కోల్పోకుండా అందుల కోసం ఆరు చుక్కల లిపిని కనుగొని, అందుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడని ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి అన్నారు. అందుల అక్షర ప్రదాత లూయి బ్రెయిలీ 217 వ జన్మదిన వేడుకలను జిల్లా సంక్షమ అధికారిని కార్యాలయం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఎంతోమంది సమస్యలు పట్ల కృంగిపోతూ ఇబ్బందులు పడుతున్న ఈ నేటి సమాజంలో బ్రెయిలీ కనుగొన్న లిపి కొన్ని వేల సంవత్సరాల ముందు చూపుతో ఆలోచన గా ఉన్నదని, తను కనుగొన్నటువంటి లిపి ద్వారా ఎంతోమంది జీవితాల్లో వెలుగుతో పాటు విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపడడం వారి జీవితాల్లో వెలుగులు నింపినటువంటి మహనీయుడని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ శ్రీనివాసన్, జిల్లా గ్రామీణ సమైక్య ఏవో వెంకన్న, డాక్టర్ నగేష్, అంద ఉద్యోగ సంఘ నాయకులు క్రాంతి కుమార్, సైదులు, ఆఫీస్ సిబ్బంది బాలయ్య, వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వింత ఆచారం, జెట్టక్క వెళ్ళిపో అంటూ గ్రామ శివారు వరకు లింగాపూర్ గ్రామ నాయకులు, ప్రజలు దప్పు చప్పుల్ల మధ్య నృత్యాలు చేస్తూ జెట్టక్కను తరుముతూ భారీ ర్యాలీ





**అక్షర కలం నిర్మల్**

నిర్మల్ జిల్లాలో. జెట్టక్క పోవాలని గ్రామస్తులు పాత దుస్తులు వేసుకొని చీపుర్లు, చాటలను పట్టుకొని తరుముతూ వింత ఆచారం కడెం మండలంలో చోటుచేసుకుంది. నిర్మల్ జిల్లా కడెం మండలం లింగాపూర్ గ్రామంలో జెట్టక్క పండుగ కార్యక్రమాన్ని గ్రామస్థులు చిన్న పెద్దలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాత దుస్తులు ధరించి పాత చీపుర్లు, చాటలను పట్టుకుని గ్రామ పొలిమేర్ల వరకు జెట్టక్క వెళ్లిపో అంటూ నినాదాల మధ్య నృత్యాలు చేస్తూ గ్రామ పొలిమేర్ల వరకు జెట్టక్కను గ్రామస్థులు దాటించి లక్ష్మదేవిని ఆహ్వానించారు. అనంతరం గ్రామ నాయకులు మాట్లాడుతూ గ్రామానికి పట్టిన జెట్ట, దరిద్రం, అనారోగ్య సమస్యలు, వివిధ సమస్యలు తొలగిపోయి ప్రజలంతా సుఖ శాంతులతో జీవిస్తారని, దీర్ఘ కాలిక సమస్యలకు తావుండదని ఈ వింత ఆచారం నమ్ముతు గత కొన్ని ఏళ్ల నుండి జెట్టక్కను గ్రామా పోలిమేర వరకు లింగాపూర్ గ్రామస్తులు తరిమివేస్తూ లక్ష్మదేవిని ఆహ్వానిస్తూ ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు చిన్న పెద్ద తేడా లేకుండా ఘనంగా జరుపుకుంటారనీ గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొంటారు.

## ఇషాన్ పబ్లిక్ స్కూల్, అధ్వశ్వంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు....

**అక్షర కలం నిర్మల్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ కేంద్రంలో ఉన్న ఇషాన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు రేపటి నుండి సెలవులు ప్రకటించడంతో ఈరోజు స్కూల్ ఆవరణలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు పిల్లలకు కనివిందుగా నిర్వహించిన స్కూల్ యాజమాన్యం.. భోగి మంటల గురించి తెలుపుతూ , రేగి పూలు,రేగిపండ్లు పిల్లలపై పోస్తూ, బోగి పండ్లు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. కోడి పందాలు పూర్వ కాలంలో ఉండేవిదంగా కోడి పుంజుల కోట్లట చుపించారు. ముగ్గుల పోటీలను నిర్వహించి,పాత సంప్రదాయం అమ్మ సోది చెప్తాము అని పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, గాలిపాటలు ఎగరవేస్తూ కేరింతలతో ఆనందంగా సంబరాలు చేసుకున్న ఇషాన్ పబ్లిక్ స్కూల్.. ప్రన్సిపాల్ వెంకటేష్, మరియు ఉపాద్యాయులు పాల్గొన్నారు.




# డ్రైవింగ్ సమయంలో భద్రతా నియమాలు పాటించండి

### స్పీడో మీటర్లకు అమ్మ నాన్న స్టిక్కర్లను అంటించండి: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి:

హైదరాబాద్: జనవరి 8,( అక్షర కలం న్యూస్):






నారాయణపేట జిల్లా కేంద్రం లో జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో పాల్గొన్నారు రాష్ట్ర క్రీడా, పశు సంవర్ధక, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. జనవరి 1 నుండి ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో విద్యార్థులచే మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ.....మన దేశం లో ప్రతీ సెకండ్ కు ఒక ఆక్సిడెంట్ జరుగుతుందని, భద్రతా నియమాలు పాటిస్తే చాలా వరకు ప్రమాదాల నుండి తప్పించుకోగల్గుతామని తెలిపారు. పేరెంట్స్ డ్రైవింగ్ చేసేటప్పుడు పిల్లలను, యువకులు డ్రైవింగ్ చేసేటప్పుడు ఇంట్లో తల్లిదండ్రులను గుర్తు పెట్టుకోవాలన్నారు. ఆక్సిడెంట్ వల్ల తనకు ఎంతో ఇష్టమైన క్రికెట్ ను దేశ జట్టులో ఆడే అవకాశం కోల్పోయానని మంత్రి తన స్వీయ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. మనం భద్రతా నియమాలు పాటించినా ఎదుటి వారు సేఫ్టీ గా రాకపోతే ఇరువురికి ప్రమాదమని తెలిపారు. మన శరీరం లో ప్రతీ అవయవం ముఖ్యమని అందుకే మనం డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి సేఫ్టీ నియమాలు పాటించాలన్నారు. బైక్ లు నడిపేటప్పుడు స్పీడో మీటర్ లకు అమ్మా, నాన్న అని ఉండే విధంగా స్టికర్లను అంటించాలని రవాణా అధికారులకు సూచించారు. లక్ష స్టికర్లకు తానే స్వయంగా డబ్బులు ఇస్తానని, వాటిని ప్రింట్ చేయించి ప్రతీ బైక్ కు అంటించాలని అధికారులను ఆదేశించారు. యువకులు బైక్ లపై స్టంట్లు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కోట శ్రీనివాసరావు,బాబు మోహన్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,అజహరుద్దీన్ వంటి ప్రముఖుల కుమారులు కూడా రోడ్డు ఆక్సిడెంట్ లో మృత్యువాత పడ్డారని మంత్రి గుర్తు చేశారు.

# యువత క్రీడా ప్రతిభకు సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశం :: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు అక్షర కలం**

యువత తమ క్రీడా ప్రతిభను కనబరచడానికి సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశమని ఈ పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం ములుగు జిల్లా కలెక్టరేట్ లో సీఎం కప్ రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీ ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ





గ్రామీణ స్థాయి క్రీడాకారులలో ప్రతిభను వెలికి తీయడం కోసం సీఎం కప్ రెండవ ఎడిషన్ సరైన వేదిక అని ఈ అవకాశాన్ని గ్రామీణ స్థాయి యువత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ క్రీడాపోటీలకు సంబంధించిన అవగాహన కల్పించడానికి జిల్లా లో ఈ నెల 8 వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మూడు రోజుల వరకు,8వ తేదీన ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు, జడ్పీహెచ్ఎస్ మల్లంపల్లి పాఠశాలలో 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ పాఠశాలలో, మధ్యాహ్నం రెండు గంటల నుంచి మూడు గంటల వరకు, జడ్పీహెచ్ఎస్ గోవిందరావుపేట్ పాఠశాలలో సాయంత్రం నాలుగు గంటల నుంచి 5 గంటల వరకు,9వ తేదీన ఐటీడీఏ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు, జడ్పీహెచ్ఎస్ మంగపేట పాఠశాలలో 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఏ హెచ్ ఎస్ గర్ల్స్ తాడ్వాయి పాఠశాలలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి మూడు గంటల వరకు,10వ తేదీన జడ్పీహెచ్ఎస్ ముప్పనపల్లి పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు, జడ్.పి.హెచ్.ఎస్ వాజేడు పాఠశాలలో 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు,జడ్పీహెచ్ఎస్ వెంకటాపురం పాఠశాలలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి మూడు గంటల వరకు టార్చ్ ర్యాలీ కొనసాగనుంది పేర్కొన్నారు. శాట్స్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ స్థాయిల్లో మొత్తం 44 రకాల క్రీడల్లో పోటీలను నిర్వహించడం జరుగుతుందని,ఈ నెల 17 వ తేదీ నుంచి 22 వరకు గ్రామ స్థాయిలో, 28 నుంచి 31 వ తేదీ వరకు వరకు మండల స్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 19 నుంచి 26 వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరగనున్నాయని తెలిపారు. జిల్లా క్రీడాకారులు ఎక్కువ మెడల్స్ సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ అధికారి మలోత్ సర్దార్ సింగ్ , డి ఈ ఓ సిద్ధార్థ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పగడలా వెంకటేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు, పీడీలు, పిఈటి లు , కోచ్ లు , తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జీ కళాశాలలో జాతీయ సదస్సు








**అక్షరకలం నల్లగొండ**

నాగార్జున ప్రభుత్వ కళాశాల(స్వయం ప్రతిపత్తి)లో సోషల్ సైన్స్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ గారు అధ్యక్షతన ఐ సి యస్ యస్ ర్ – యస్ ర్ సి మరియు పి ఎమ్ ఉషా వారి ఆర్థిక సహకారంతో మొదటి రోజు జాతీయ సదస్సు ను ముఖ్య అతిథి ఐ సి యస్ యస్ ర్ – యస్ ర్ సి డైరెక్టర్ ప్రొఫెసర్ బి సుధాకర్ రెడ్డి, సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ కు చెందిన కీలక ఉపన్యాసకుడు సిహెచ్ కృష్ణారెడ్డి , అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ శాఖ విభాగాధిపతి, అంబేద్కర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె కృష్ణా రెడ్డి , జాతీయ సదస్సు డైరెక్టర్ డాక్టర్ మునుస్వామి గారు కన్వీనర్ డాక్టర్ అదే మల్లేశం ,డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బట్టు కిరీటం గారు, ఆర్గనైజింగ్ సెక్రటరీ నర్సింగ్ కోటయ్య తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ సదస్సును ప్రారంభించారు . ఈ సమావేశంలో సావనీర్ విడుదల చేశారు."వికసిత్ భారత్ 2047, స్ట్రాటజీస్ అండ్ చాలెంజెసు అనే అంశం పైన జరిగిన జాతీయ సదస్సు లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ బి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూప్రస్తుతం ఉన్న 4.5 ట్రిలియన్ ల ఆర్థిక వ్యవస్థ ను వికసిత్ భారత్ లో భాగంగా 40 ట్రిలియన్ ల ఆర్థిక వ్యవస్థగా మార్చడం సవాలతో కూడుకొని ఉన్నది .అయినప్పటికీ దాన్ని సాధించాలని పేర్కొన్నారు. అలాగే ఐసి ఎస్ ఎస్ ఆర్ వారి సహకారాన్ని డిగ్రీ కళాశాలలు ఉపయోగించుకొని పరిశోధనలు చేయాలని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ కు చెందిన కీలక ఉపన్యాసకుడు సిహెచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న వికసిత్ భారత్ 2047లో ప్రతి పౌరుడు భాగస్వామి అయి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్ది వికసిత్ భారత్ లక్ష్యలను నెరవేర్చాలని అన్నారు. ఈ రోజు జరిగిన సెమినార్ లో వివిధ రాష్ట్రాల్లో ఉన్న కేంద్రీయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు మరియు రాష్ట్రస్థాయి విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్స్ అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్ తదితరులు పరిశోధనాత్మక వ్యాసాలు సెమినార్ లో ప్రజెంట్ చేశారుఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డా. జ్యోస్న,సోషల్ సైన్స్ టీచింగ్ స్టాఫ్ హబీబ్, దినేష్, డాక్టర్ అంకుష్, నాగరాజు , హస్రత్ బేగం ,కళాశాల బోధన బోధన, బోధనేతర సిబ్బంది ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955